**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు


# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 01-07-2025 | సంపుటి : 11 | సంచిక : 153 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి






**అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ**
**ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి**
**వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు**
**గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది**
**ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్**
**ఏపి సిఎం చంద్రబాబు నాయుడు**

విజయవాడ,జూన్29 క్వాంటవ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు.1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు.ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్చేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టిసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983-84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు.

# పాశ మైలారం పారిశ్రామికవాడలో రియాక్టర్ పేలుడు..

**100మీటర్లు ఎగిరిపడ్డ కార్మికులు**



సంగారెడ్డి జిల్లా: పఠాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 12 మంది మృతిచెందగా.. మరో 15 మందికిపైగా తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులను వెంటనే పలు ఆస్పత్రులకి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పరిశ్రమలో మంటలు ఎగసిపడుతున్నాయి. పేలుడు ధాటికి కార్మికులు ఎగిరిపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకున్నారు. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. రియాక్టర్ పేలడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సిగాచి కెమికల్స్ ఫ్యాక్టరీ పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ఘాటైన వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో చుట్టుపక్కల వారిని అధికారులు ఖాళీ చేయించారు. ఘటనాస్థలికి ఎవరూ రావొద్దని అధికారులు సూచించారు. పేలుడు ధాటికి పరిశ్రమ భవనం కుప్పకూలాగా, మరో భవనానికి బీటలు పడ్డాయి. ఫ్యాక్టరీలో ఒడిశా, ఇతర రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. వారినీ అక్కడి నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హైడ్రా, రెవెన్యూ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రమాదంపై ప్రధాని మోదీ సహా ప్రముఖుల విచారం

అమరావతి, జూన్ 30: తెలంగాణ రాష్ట్రంలోని) పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడంగ్ర్భాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

**ప్రమాదంపై ప్రధాని మోదీ ట్వీట్** 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.

**ప్రమాదంపై పవన్ ఆవేదన** తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. మృతుల



కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడం మూలంగా చోటు చేసుకున్న ఈ పరిశ్రమలో గాయపడ్డవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికీ, ఇతర క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను' అంటూ డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్ చేశారు.

**గ్ర్భాంతికి గురిచేసింది: మంత్రి లోకేష్** తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో 8 మంది మృతి చెందిన విషయంగ్ర్భాంతి కలిగించింది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడిన వార్త ఆందోళనకు గురిచేసింది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# బనకచర్లకు అనుమతి ఇవ్వలేం.. నిపుణుల కమిటీ

అమరావతి, జూన్ 30: పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌కు ప్రస్తుత దశలో పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్ట్‌పై పలు సందేహాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఇప్పుడే అనుమతులు ఇవ్వలేమని తెల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ వెనక్కి పంపింది. అంతే కాకుండా మూడు కీలక సూచనలు చేసింది. 1. ప్రాజెక్టు ప్రతిపాదకులు (ఖఖ) కేంద్ర జల సంఘం సహాయంతో వరద నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలి. 2. , 1980కి విరుద్ధంగా ఉందన్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకోవాలి. 3. తయారీకి ముందు రాష్ట్రాల మధ్య జల పంపిణీపై క్లారిటీ కోసం కేంద్ర జల కమిషన్ అనుమతి తీసుకోవాలి.సముద్రంలో కలిసే గోదావరి నది మిగుల జలాలను మళ్లించి.. రాయలసీమ జిల్లాలకు అందించాలని చంద్రబాబు ప్రభుత్వం భావించింది. అందుకోసం బనకచర్ల ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. అయితే ఏపీ చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తమ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ తెలంగాణలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఆ క్రమంలో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశాయి. పలువురి అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. అనంతరం ఈ వ్యవహారంపై కేంద్ర జలశక్తితోపాటు పలు శాఖల మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

# తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించనున్న సీఎం చంద్రబాబు

రాజమహేంద్రవరం, జూన్ 30: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటించన ున్నారు. అమరావతిలో ఉండవల్లిలోని తన నివాసం నుంచి ఉదయం 10. 00 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు హెలికాప్టర్‌లో బయలు దేరనున్నారు. ఉదయం 10.30 గంటలకు కొవ్వూరు మండలం కాపవరం చేరుకోనున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 10.45 గంటలకు మలకపల్లికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. 10.45 నుంచి 11.05 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దే ఆయన నగదు పంపిణీ చేయన ున్నారు.ఉదయం 11.10



గంటలకు గ్రామ సభ వేదికకు సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. 11.10 నుంచి మ.12.40 వరకు గ్రామ సభలో పాల్గొని లబ్దిదారులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.50 గంటలకు కొవ్వూరు మండలం కాపవరం ఏ.ఎమ్.సికి ఆయన చేరుకుంటారు.ఆ తర్వాత 1. 30 గంటల నుంచి మ. 3.00 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 3.30 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు సీఎం చంద్రబాబు చేరుకుంటారు. 3.40 గంటలకు సీఎం చంద్రబాబు విమానంలో బెంగుళూరు బయలుదేరి వెళ్లనున్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలి.

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**
**మెడికల్ కాలేజీ వద్ద షాపుల యజమానులతో మాట్లాడిన మంత్రి టి.జి భరత్**

కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలని.. షాపుల యజమానులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మెడికల్ కాలేజీ బయట షాపులు ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. షాపుల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పలువురు మృతి చెందిన విషయాన్ని వారికి మంత్రి టి.జి భరత్ వివరించారు. ఈ షాపులు కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా షాపులు ఇస్తామని భరోసా ఇస్తున్న విషయాన్ని వివరించారు. 25 సంవత్సరాల పాటు నెలకు 300 రూపాయలు అద్దె చెల్లించేలా షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కొన్నినెలలుగా ఈ విషయంపై తాను మాట్లాడుతున్నానని అయినప్పటికీ ఇంకా ఒప్పుకోకపోతే ఎలాగన్నారు. షాపులు కోల్పోయినా ప్రత్యామ్నాయం చూపుతున్నామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనవద్దని మంత్రి టి.జి భరత్ వారికి అర్థమయ్యేలా చెప్పారు. రోడ్డు విస్తీర్ణానికి సహకరించాలని ఆయన కోరారు.డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

# సంపాదకీయం

మంగళవారం 01-07-2025

## తమిళనాట కమలం ప్లాన్ పనిచేసేనా

తమిళనాడు రాజకీయ రంగస్థలం నటులతో కిటకిటలాడుతున్నది. తెలుగు రాజకీయాల మీద సినీ నటుల ప్రభావమూ, పెత్తనమూ మొదలయింది 1982లో మహానటుడు ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టాకనే అయినా తమిళనాడులో మాత్రం రాజకీయాలను సినిమావాళ్ళు శాసించడం నేడు కొత్తగా జరుగుతున్నదేమీ కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి అయిదవ ముఖ్యమంత్రిగా, తమిళనాడు తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన తమిళుల ఆరాధ్య నాయకుడు అన్నాదురై మొదలుకొని నేడు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డిఎంకె ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి వరకూ అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్న సినిమావాళ్ళు ఎందరో. ఉదయనిధి స్టాలిన్ ఇప్పటివరకు అనేక సినిమాల్లో నటించి, నిర్మించారు. తమిళనాడు వెలుపల చాలామందికి తెలియకపోయినా, ఆయన తండ్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా యువకుడుగా ఉన్నప్పుడు కొన్ని సినిమాల్లో నటించారు. భారత సినీ పరిశ్రమలో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా పేరుపొందిన కమల్ హాసన్ నటుడిగా కొనసాగుతూనే ఎం.ఎన్.ఎమ్ (మక్కల్ నీది మయ్యమ్) పేరిట పార్టీ పెట్టి, రాజకీయాల్లో తన ఉనికిని కొనసాగిస్తున్నారు. ఆయన ఇటీవల రాజ్యసభకు నామినేట్ కూడా అయ్యారు. ప్రస్తుత తరం మాస్ హీరోల్లో ఒకరైన నటుడు విజయ్ జోసఫ్, ఇండస్ట్రీలో తనకు ముందున్నవారిని అనుసరిస్తూ తన రాజకీయ పార్టీ టివికె (తమిళగ వెట్రి కజగం)ని స్థాపించారు. వీరంతా వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ప్రారంభంలోనే చెప్పుకున్నట్టు తమిళ సినిమా, రాజకీయాలు విడదీయలేనివి. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి తమిళనాడు ముఖ్యమంత్రుల్లో ఎక్కువమంది రాజకీయ నేపథ్యం కంటే సినిమారంగం నుండి వచ్చినవారే ఎక్కువ. ఇప్పుడు, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక ప్రముఖ నటుడు ఈ జాబితాలో చేరారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ తమిళనాడు ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, బిజెపి, దాని మిత్రపక్షాల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. సరదాగా చెప్పాలంటే, బిజెపికి ఇప్పుడు ఇతర పార్టీలలోని స్టార్‌లను ఎదుర్కొనే 'స్టార్' క్యాంపెయినర్ దొరికాడు. గత కొన్ని సంవత్సరాలుగా పవన్ కళ్యాణ్ హిందూత్వ భావజాలానికి ప్రతినిధిగా మారిపోయారు. ఆలయాల పరిపాలన, ధర్మాదాయ శాఖల విధానాల్లో మార్పుల కోసం కృషి చేస్తూ, హిందూ మతానికి సంబంధించిన అంశాలపై బలంగా అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలికాలంలో ఆంధ్రప్రదేశ్‌లో కంటే తమిళనాడులోనే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నట్టున్నారు. తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఎప్పుడైనా మాట్లాడాల్సివస్తే మరో 20 సంవత్సరాలపాటు కూటమి అధికారంలో ఉంటుందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉంటారని, అందుకు ఆయనే సమర్థుడని ప్రకటిస్తుంటారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడంకోసం ఆయన పడుతున్న తపన అందరూ చూస్తున్నారు'మురుగ భక్తర్గళ్ మానాడు' అనే ఒక ఆధ్యాత్మిక సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. సభకు హిందూ ధార్మిక గురువులు, భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు జనం కూడా పెద్ద సంఖ్యలోనే హాజరయ్యారు. భగత్ సింగ్ భక్తుడిగా, చేగువేరా శిష్యుడిగా మొదలయిన పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం ఎన్నికల్లో కమ్యూనిస్టులతో చెట్టపట్టాలు వేసుకొని తిరిగిన తరువాత హఠాత్తుగా సనాతన హిందూమార్గం పట్టింది. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా పనిచేసే ఒక మత సంస్థ ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనంలో పవన్ కళ్యాణ్ ప్రసంగం అంతా ఒక నికార్సైన సనాతన హిందూవాదిగానే సాగింది. తమిళనాడులో 2026 ఏప్రిల్ లో శాసనసభ ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఇప్పటివరకు అక్కడ అధికారంలోకి వచ్చినవి ప్రధానపక్షాలైన డిఎంకె లేదా ఎఐఎడిఎంకె మాత్రమే. అయితే ఒక విశేషం ఏమిటంటే ఈ రెండు పార్టీలుప్రతిసారి అక్కడ అధికారంలోకి వచ్చింది ఇతర పార్టీలతో కలిసి కూటమిగానే. ఒంటరిగా ఎప్పుడూ పోటీ చేసి గెలిచింది లేదు. ఎఐఎడిఎంకె మాత్రం ఒక్కసారి ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చినట్టుంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్ లేదా భారతీయ జనతా పార్టీ.. ఈ రెండు ప్రధాన ద్రవిడ పార్టీలు ఏదో ఒక పార్టీతో కలిసి కూటమిలో కొనసాగుతూ ఉంటాయి..భారతీయ జనతా పార్టీ దక్షిణాదిలో కర్ణాటక తప్ప ఇటీవలి దాకా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో గానీ ఎప్పుడూ అధికారంలోకి వచ్చింది లేదు. తమిళనాడులోని ఇతర రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌లతో పోల్చితే, పవన్ కళ్యాణ్‌కు తమిళ భాషతో పరిచయం ఉండటం అదనంగా కలిసొచ్చే అంశం. ఇటీవల పవన్ కళ్యాణ్ మధురైలో హాజరయిన మురుగ భక్తుల మహాసభ.. ఆయన తమిళనాడు పర్యటనలలో మొదటిదేమీ కాదు. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా పవన్ కళ్యాణ్ తిరుపతిలో సభ పెట్టి తీవ్రమైన విమర్శలు చేశారు. ఉదయనిధి పేరు ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినా సనాతన ధర్మాన్ని ఎవరూ నిర్మూలించలేరు అని కౌంటర్ ఇచ్చారు. ఈ సంవత్సరం మొదట్లో పవన్ కళ్యాణ్ తమిళనాడు, కేరళలలో పలు ఆలయాలను సందర్శిస్తూ 'సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రత్యేకబోర్డు కావాలి' అంటూ ప్రచారం చేశారు. ఈ పర్యటనకు 'సనాతన ధర్మ యాత్ర' అని పేరు కూడా పెట్టారు. ఆయన్ని కాషాయ వస్త్రధారణలో జనం ఈ రెండు రాష్ట్రాల్లో ప్రతి చోటా చూశారు. బిజెపి ప్రభావం తక్కువగా ఉన్న ఈ రాష్ట్రాల్లో అడుగు పెట్టేందుకు ఇది ఆయన చేసిన ప్రయత్నంగా భావించాలి .

# ప్రభుత్వాసుపత్రిలో సమస్యలన్నీ త్వరగా పరిష్కరించాలి

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**రోగులకు మెరుగైన వైద్యం అందాలి**

**విద్యుత్ సమస్య, ఫైర్ సమస్య లేకుండా చూసుకోవాలి**

**సీసీ కెమెరాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలి**

**హాస్పిటల్‌లోని భవనాలు లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలి**

**హాస్పిటల్ వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన మంత్రి టి.జి భరత్**

కర్నూలు(విజయ సారథి):కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సోమవారం ప్రభుత్వ వైద్య కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యాధికారులు, సిబ్బందితో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో నిర్వహించిన అంశాల వారీగా చర్చించి వివరాలు అడిగారు. ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌తో పాటు అధికారులను ఆయన ఆదేశించారు. ఆసుపత్రిలో విద్యుత్ సమస్య ఎక్కడా ఉండకూడదని చెప్పారు. ఏఎంసీ, గైనిక్ ఓటీ, సూపర్ స్పెషాలిటీ ఓటీల్లో యూపిఎస్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలన్నీ సీఎంసీ కిందకి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని మంత్రి తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని ఆదేశించారు. సెక్యూరిటీ విషయంలో రాజీపడొద్దన్నారు. పిజి హాస్టల్ వద్ద స్ట్రీట్ లైటింగ్, పెద్ద పెద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఐ హాస్పిటల్ లో ఫండ్స్ ఉన్నపటికీ పరికరాలు కొనుగోలు చేసేందుకు అనుమతులు కావాలని ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ మంత్రి దృష్టికి తీసుకొని రాగా.. జిల్లా కలెక్టర్ తో అనుమతులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక ఓల్డ్ సిటి వాసులకు ఎంతో ఉపయోగపడే గడియారం ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనకాలజిస్టును గడియారం ఆస్పత్రికి కేటాయించాలని, ఇప్పటికిప్పుడు డిప్యుటేషన్‌పై అయినా అక్కడకు పంపాలని చెప్పారు. వైద్యులు అక్కడ అందుబాటులో ఉంటే ఆ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. గైనకాలజిస్ట్, చిన్నపిల్లల వైద్యుల నియామకానికి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. రోగులకు మందులు బయట కొనాలని పలువురు సిబ్బంది పంపుతున్నారని వస్తున్న ఫిర్యాదులపై మంత్రి సీరియస్ గా స్పందించారు. ఇలా ఎవరైనా చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. హాస్పిటల్‌లో రోగులు, సహాయకులకు మరుగుదొడ్ల ఇబ్బందులు ఉండకూడదని మంత్రి చెప్పారు. అన్ని మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. హాస్పిటల్‌లో ఉన్న జంగిల్ మొత్తం క్లీన్ చేయాలని ఆదేశించారు. టైం లైన్ పెట్టుకొని పని పూర్తి చేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. హాస్పిటల్ హద్దులు సర్వేచేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో గ్రీనరీ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. హాస్పిటల్‌లో అవసరమైన సిబ్బందిని రిక్రూట్ చేసుకునేందుకు నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రాల పనితీరుపై మంత్రి ఆరా తీశారు. సీటీ టెక్నీషియన్ కోసం ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై తాను ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఆయన చెప్పారు. హాస్పిటల్‌లో పార్కింగ్ స్థలాలను మెరుగుపరచాలని చెప్పారు. వైద్యులు, రోగులు, ఉద్యోగులు, విద్యార్థుల వాహనాలకు



ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఉండాలన్నారు. ఇక హాస్పిటల్ లోని మొత్తం భవనాలను లీకేజీ ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. లీకేజీ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా..వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, జి జి హెచ్ ఏఓ సింధు సుబ్రమణ్యం, వైద్యులు తదితరులు పాల్గొన్నారు

# గంటల ముందే రైల్వే చార్ట్



న్యూఢిల్లీ, జూన్ 30, రైలు ప్రయాణీకులకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు భారతీయ రైల్వే శాఖ కీలక మార్పులు తీసుకురానుంది. రైలు బయలుదేరడానికి 8 గంటల ముందే చార్ట్‌ను సిద్ధం చేసేలా కొత్త సంస్కరణలు తీసుకురానుంది. అంతేకాకుండా అధునాతన రిజర్వేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టనుంది. వీటి వల్ల వెయిట్‌లిస్ట్ టికెట్లు ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ స్టేటస్ గురించి ముందుగానే స్పష్టత వస్తుంది. తత్కాల్ టికెట్లకు ఆధార్ తప్పనిసరి చేస్తూ, టికెట్ బుకింగ్‌లో అక్రమాలను అరికట్టడానికి కూడా రైల్వే శాఖ చర్యలు తీసుకుంటోంది. రైలు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడానికి, ప్రయాణికులకు అనవసరమైన ఆందోళనను తగ్గించడానికి భారతీయ రైల్వే శాఖ కీలక సంస్కరణలను అమలు చేయనుంది. ఇందులో భాగంగా రైలు బయలుదేరడానికి 8 గంటల ముందే ప్రయాణికుల చార్ట్‌ను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఈ మార్పులు అమలులోకి వస్తే, వెయిట్‌లిస్ట్ టికెట్లు ఉన్న ప్రయాణికులకు తమ టికెట్ స్టేటస్ గురించి ముందుగానే స్పష్టత లభిస్తుంది. కొత్త ప్రతిపాదనలు అమలైతే.. మధ్యాహ్నం 2 గంటల లోపు బయలుదేరే రైళ్ల కోసం చార్టును అంతకుముందు రోజు రాత్రి 9 గంటలకే తయారు చేస్తారు. దీంతో రిజర్వేషన్ కన్ఫర్మ్ కాని ప్రయాణికులు ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవడానికి, లేదా స్టేషన్‌కు వెళ్లాలా వద్దా అని నిర్ణయించుకోవడానికి తగినంత సమయం దొరుకుతుంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి కేవలం 4 గంటల ముందు మాత్రమే చార్ట్ సిద్ధం చేస్తున్నారు. ఈ కొత్త పద్ధతి వల్ల మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు, శివారు ప్రాంతాల నుంచి స్టేషన్లకు చేరుకోవాల్సిన వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని రైల్వే బోర్డు పేర్కొంది. ముందస్తు చార్టుల తయారీతో పాటు, రైల్వేశాఖ అధునాతన ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ ను 2025 డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కృషి చేస్తోంది. ఈ ప్రాజెక్టును సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సంస్థ అమలు చేయనుంది. ఈ నూతన వ్యవస్థ అమలులోకి వస్తే ఈ కింది ప్రయోజనాలు చేకూరుతాయి. వేగవంతమైన బుకింగ్: ప్రస్తుతం నిమిషానికి 32,000 టికెట్లు బుక్ చేయగలిగే సామర్థ్యం ఉంది. కొత్త వ్యవస్థతో నిమిషానికి 1.5 లక్షలకు పైగా టికెట్లు బుక్ చేసేలా ఐదు రెట్లు పెరుగుతుంది. ఇక ఇది కొత్త వ్యవస్థ అమలైతే టికెట్ ఎంక్వైరీ సామర్థ్యం నిమిషానికి 4 లక్షల నుంచి 40 లక్షలకు పైగా పెరగనుంది. దీంతో లక్షలాది మంది ప్రయాణికులకు రియల్-టైమ్ బుకింగ్ సమాచారం అందుబాటులోకి వస్తుంది. ఇదిలా ఉండగా.. ఈ ప్రతిపాదనకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆమోదం తెలిపారని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దశలవారీగా దీన్ని అమలు చేయాలని ఆదేశించినట్లు రైల్వే బోర్డు తెలిపింది. అయితే, ట్రైన్ బయలుదేరే 5 గంటల ముందు కూడా బుక్ చేసుకునే వారు ఉంటారు. అలాంటి వారికి మాత్రం ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి. మరో ముఖ్యమైన మార్పులో భాగంగా 1 జులై 2025 నుంచి ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేసుకున్న వారికి మాత్రమే తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం లభిస్తుంది. టికెట్ల బుకింగ్‌లో జరిగే అక్రమాలను అరికట్టడమే ఈ నిబంధన ప్రధాన ఉద్దేశ్యం. అంతేకాకుండా, జులై నెలాఖరు నుంచి టికెట్ బుకింగ్ సమయంలో ఆధార్ ఓటీపీని కూడా ఎంటర్ చేయాల్సి ఉంటుంది. ఈ చర్యలన్నీ రైల్వే సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చడంలో దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మానవ అక్రమ రవాణా కలకలం

అదిలాబాద్, జూన్ 30 ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా కలకలం రేపోతోంది. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన పదో తరగతి చదువుతున్న ఆదివాసీ బాలికను అమ్మకానికి పెట్టారు. మహారాష్ట్రకు చెందిన దంపతులు మభ్య పెట్టి తీసుకెళ్లి రాజస్థాన్‌లో పది వేల రూపాయలకు విక్రయించిన ఘటన వెలుగు చూసింది. ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ డి.సాయినాథ్, భీంపూర్ ఎస్సై బి. పీర్సింగ్‌తో ఈ అక్రమ రవాణా వివరాలు వెల్లడించారు. జూన్ 2న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న టైంలో మాయమాటలు చెప్పి మోసం చేశారు. మహారాష్ట్రలో పండగకి వెళ్దామని చెప్పి తీసుకెళ్లారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఘాటాంజి తాలూకాలోని కిని గ్రామానికి చెందిన ఆత్రం నిర్మల, ఆమె భర్త బాపుణ్య ఈ నేరానికి పాల్పడ్డారు. మాయ మాటలతో బాలికను ఆదిలాబాద్ తీసుకొచ్చి బస్సులో నాగ్‌పూర్ తీసుకెళ్లారు. అక్కడి నుంచి ఆమెను రైల్లో రాజస్థాన్‌లోని కోటాకు తరలించారు. అక్కడి నుంచి మరో ఊరికి తీసుకెళ్లారు. అక్కడ కరణ్ అలియాస్ భగవత్‌కు అప్పగించారు. అతని వద్ద నుంచి ఆ దంపతులు రూ.పది వేలు తీసుకున్నారు. ఆ వ్యక్తి బాలికను అక్రమంగా నిర్బంధించి అత్యాచారం చేశాడు. దీని గురించి తెలియని బాలిక కుటుంబ సభ్యులు అన్ని చోట్ల గాలించారు. ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో ఈ నెల 22న భీంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన విషయం తెలిసి నిర్మల దంపతులు బాలికను కరణ్ దగ్గరి నుంచి ఈ నెల 25న తీసుకున్నారు. వెంటనే సొంతూరిలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. బాలికను ప్రశ్నించిన పోలీసుల జరిగినదంతా తెలుసుకున్నారు. బాలిక వాంగ్మూలం మేరకు పోలీసులు దర్యాప్తు జరిపి రైలులో పారిపోతున్న దంపతులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఒక ఫోన్, రూ.రెండు వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. బాలికను రాజస్థాన్‌లో కొనుగోలు చేసిన వ్యక్తి కోసం ప్రత్యేక పోలీసు బృందం గాలిస్తోందని డీఎస్పీ తెలిపారు. దంపతులపై మానవ అక్రమ రవాణా, కొనుగోలు చేసిన వ్యక్తిపై అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేశామన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా దందా అలజడి రేకెత్తిస్తోంది. అమాయక నిరుపేద కుటుంబాల ఆర్థికస్థితి, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పలువురు దళారులు.. బాలికలను, యువతులను ఉత్తరాది రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఈ అక్రమ రవాణా కొనసాగుతోంది. బాలికలను తీసుకెళ్లి అక్కడ ఉన్నత కుటుంబాలకు అప్పగిస్తే వారు బాగా చదివిస్తారని, ఘనంగా పెళ్లి చేస్తారని, లేదా ఉద్యోగం ఇప్పిస్తారని ఆశ చూపి వల వేస్తున్నారు. వారం రోజుల క్రితం కుమ్రం భీం అసిఫాబాద్ జిల్లాలోని వాడిగొండి నుంచి ఓ అదివాసీ యువతిని ఇలాగే తీసుకెళ్లి మధ్యప్రదేశ్‌లో రూ.1.30 లక్షలకు విక్రయించారు. కొనుక్కున్న వ్యక్తి.. ఆమె ఆధార్ కార్డులో ఫోన్ నెంబర్‌ను మార్చి అప్డేట్ చేయగా.. అది ఇంటికి పోస్టులో రావడంతో విషయం వెలుగు చూసింది. ఈ దందాలో హరిదాసు అనే పోలీస్ కానిస్టేబుల్ పాత్ర ఉందని తేలడంతో అతడిని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారు. ఆ బాలికను తీసుకొచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. అదే ప్రాంతానికి చెందిన మరో యువతిని సైతం మధ్యప్రదేశ్‌లో రూ.1.10 లక్షలకు విక్రయించినట్లు తేలింది. ఇందులో మొత్తం పది మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే తాజాగా ఆదిలాబాద్ జిల్లాలోని భీంపూర్ ఘటన బయటపడింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మానవ అక్రమ రవాణా జరుగుతున్న విషయంలో పోలీసులు నిఘా పెట్టారు. నిరుపేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని.. ఇతర రాష్ట్రాల్లోని ఉన్నత కుటుంబాల కోసం అమ్మాయిలను తరలిస్తున్న ముఠాను పట్టుకునేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో నుంచి మండల జిల్లా స్థాయి వరకు అన్ని కోణాల్లోనూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఈ రాకెట్‌ను ఛేదించేలా పోలీసు శాఖ చర్యలు చేపడుతుందన్నారు.

## ఆ 62 వేల వాహనాలకు నో పెట్రోల్

న్యూఢిల్లీ, జూన్ 30, పాత వాహనాలు ఉన్న యజమానులకు ఇదో బ్యాడ్ న్యూస్. ఇది వరకే ఈ బ్యాడ్ న్యూస్ ని కేంద్రం ప్రకటించినా, మధ్యలో మనసు మార్చుకుంటుందేమో అని అనుకున్నారంతా. కానీ అలాంటిదేమీ లేదు. జులై-1 నుంచి పాతవాహనాలున్న యజమానులకు కష్టాలు మొదలైనట్టే. ఎందుకంటే వాటికి పెట్రోల్, డీజిల్ పోయొద్దని బంకుల యజమానులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జులై-1 నుంచి అవి కచ్చితంగా అమలు కావాల్సిందేనని తేల్చి చెప్పింది కేంద్రం. దీంతో హడావిడి మొదలైంది. పాత వాహనం అంటే ఏంటి..? కొత్త వాహనం అంటే సీల్డ్ బండి, మరి పాత వాహనం అంటే..? ఎన్నాళ్ల పాతవాహనం, ఎన్ని కిలోమీటర్లు తిరిగిన వాహనం. ఇక్కడ పాత వాహనానికి రెండు అర్థాలు చెప్పింది కేంద్రం. డీజిల్ వాహనం అయితే కొని పదేళ్లు దాటి ఉండాలి, పెట్రోల్ వాహనం అయితే పదిహేనేళ్లు అయి ఉండాలి. అలాంటి వాహనాలను పాత వాహనం అంటారని నిర్వచనం ఇచ్చింది. అలాంటి వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపొద్దని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతానికి కార్ల విషయంలోనే ఈ నిబంధనలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఢిల్లీలో మాత్రమే.. పాత వాహనాలకు పెట్రోల్, డీజిల్ పోయొద్దనే నిబంధనలు ఢిల్లీలో మాత్రమే అమలులోకి వస్తాయి. జులై-1నుంచి ఈ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని కేంద్రం ఆదేశాలిచ్చింది. ఢిల్లీలో తీవ్రంగా ఉన్న వాయు కాలుష్యం సమస్యకు చెక్ పెట్టేందుకే ఈ నిబంధనలు తెరపైకి తెస్తున్నారు. ఎలా గుర్తిస్తారు..? ఇలాంటి నిబంధన ఒకటి ఉంది అని తెలిస్తే పెట్రోల్, డీజిల్ కోసం వచ్చే వాహనదారులు కూడా అలర్ట్ గా ఉంటారు. తమ వాహనం జస్ట్ ఏడేళ్ల క్రితం కొన్నది, లేకపోతే ఎనిమిదేళ్ల క్రితం కొన్నది అని చెబుతారు. అయితే ఆ వాహనం అసలు వయసు ఎంత అని నిర్ధారించేందుకు కేంద్రం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. పాత వాహనాలను గుర్తించేందుకు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ సిస్టమ్ ని పెట్రోల్ బంకుల్లో ఏర్పాటు చేశారు. ఢిల్లీలో ఉన్న 520 బంకుల్లో వీటిని ముందుగానే ఏర్పాటు చేసి, ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు.. ఈ కెమెరాలు 3.63 కోట్ల వాహనాలను స్క్రీనింగ్ చేశాయి. వాటిలో 4.90 లక్షల వాహనాలకు లైఫ్ టైమ్ పూర్తయినట్టు తేలింది. ఈ కెమెరాలను వాహనాల డేటాబేస్‌తో అనుసంధానిస్తారు. దీంతో ఇవి పాత వాహనాలను గుర్తిస్తాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలను, పొల్యూషన్ సర్టిఫికెట్ లేని వాహనాలను కూడా పసిగడతాయి. వెంటనే సిబ్బందిని అలర్ట్ చేస్తాయి. వాహన రిజిస్ట్రేషన్ నెంబర్ తో ఆ వివరాలను మరోసారి క్రాస్ చెక్ చేసుకుని సిబ్బంది.. ఆయా వాహనాలకు పెట్రోల్, డీజిల్ పట్టాలో లేదో నిర్ణయించుకుంటారు. ఢిల్లీలో ఇలాంటి పాతవాహనాలు దాదాపు 62 లక్షలు ఉన్నట్టు గుర్తించారు అధికారులు. జులై-1 నుంచి ఢిల్లీలో ఈ నిబంధనలు అమలులోకి వస్తాయి. అక్టోబర్ 31 నుంచి గుర్గావ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధనగర్, సోనిపట్ ప్రాంతాల్లో ఈ నిబంధనలు అమలు చేస్తారు. పరిధిలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా దీన్ని అమలు చేస్తారు. ఈ నిర్ణయాన్ని కచ్చితంగా, కఠినంగా అమలు చేయడం కోసం, ఢిల్లీ రవాణా శాఖ 100 టీమ్‌లను రంగంలోకి దించింది

## సున్నం చెరువు అక్రమణలను తొలగంచిన హైడ్రా

హైదరాబాద్,మాదాపూర్ సున్నం చెరువు వద్ద ఆక్రమణలను హైడ్రా అధికారులు హైడ్రా అధికారులు తొలగంచారు. గతంలో కుడా సున్నం చెరువు ఎఫ్టీఎల్ , ,బఫర్ జోన్ వేలిసిన అక్రమ నిర్మాణాలు కుల్చివేసారు. తరువాత సున్నం చేరువు సుందరికరణ పనులను చేపట్టారు. సున్నం చేరువు సమిపంలో వ్యాపారులు బోర్లు వేసి ట్యాంకర్ ల ద్వారా నిటిని తోడుతున్నారు. సోమవారం ఉదయం 5:30 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు మధ్య సున్నం చేరువు బఫర్ జోన్ లో వున్న వాటర్ బోర్లు గుడిసేలు తొలగించారు.

# టైగర్ జోన్ దిక్కంటున్న గిరిజనులు

అదిలాబాద్, జూన్ 30 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులుల ఆవాసం అభివృద్ధి చేయడంలో భాగంగా నిర్మల్ జిల్లాలోని మైసంపేట రాంపూర్ గ్రామాలను అధికారులు ఖాళీ చేయించి.. వారికి కొత్త మద్దిపడగ గ్రామంలో పక్కా గృహాలు నిర్మించి పునరావాసం కల్పించారు. పునరావాసం కల్పించి ఏడాది గడిచినప్పటికీ ఇంకా వారికి ఇచ్చిన హామీ ప్రకారం సాగుభూమితోపాటు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వలేదు. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేవు. దీంతో ఏం చేయాలో తెలియక అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యంలో పులుల ఆవాసం కోసం అధికారులు ప్రత్యేకంగా నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మైసంపేట, రాంపూర్ ఈ రెండు గ్రామాలను గత ఏడాది ఖాళీ చేయించారు. దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో పులులకు ఆవాసయోగ్యాంగా ఈ ప్రాంతం ఉంది. నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్ ఈ నాలుగు జిల్లాల సరిహద్దులో మధ్యలో ఈ ప్రాంతం ఉంది. మహారాష్ట్రలోని తడోబా అటవీ ప్రాంతం నుంచి కాగజ్ నగర్ కారిడార్ మీదుగా కవ్వాల్ అభయారణ్యంలోకి ఇప్పుడు రాకపోకలు కొనసాగుతుంటాయి. మరోపక్క మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ ఆభయారణ్యం నుంచి పెన్ గంగా నది దాటి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు గుండా కవ్వాల్ అభయారణ్యంలోకి పులులు వస్తూపోతూ ఉంటాయి. దీంతో ఈ ప్రాంతం పులులకు ఆవాస కేంద్రంగా ఉండాలని అడవుల్లో ఉండే గ్రామాలు ఖాళీ చేయించేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గతేడాది రాంపూర్, మైసంపేట ప్రజలను పునరవాసం కల్పించిన గ్రామంలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. పునరవాసంలో పక్కా గృహాలు, స్పెషల్ ప్యాకేజ్ కింద 15లక్షల పరిహారం, మూడు ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు తమ గ్రామాన్ని వదిలి పునరావాస ప్రాంతాలకు వెళ్లారు. ఏడాది గడిచినా పునరావాస గ్రామంలోకి వెళ్లిన వారికి ఎలాంటి పరిహారం అందలేదు. భూమి కూడా ఇవ్వలేదు. దిక్కుతోచనీ స్థితిలో ఉపాధి లేక కూలినాలీ చేసుకుంటూ బతుకుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు అటవీ శాఖ అధికారులకు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పరిహారం, సాగు భూమి ఇవ్వలేదని ప్రజలంతా మళ్లీ పాత గ్రామానికే వెళ్లిపోతున్నారు. అడవికి వెళ్లి గుడిసెలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. మైసంపేట, రాంపూర్ గ్రామానికి వెళ్లి అడవిలో గుడిసెలు వేసుకున్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు వారితో మాట్లాడి త్వరలోనే తమకు పరిహారం అదేవిధంగా సాగుభూమిని అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా కొన్ని రోజులు చూసిన ప్రజలు మరోసారి అధికారుల వద్దకు వెళ్లారు. భూమి చదును ప్రారంభమైందని రాళ్ళు తొలగిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ప్రత్యేకంగా పట్టా పాస్ బుక్కులు అందచేస్తామని తెలిపారు. పరిహారం కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇవ్వడంతో కొంతమంది అక్కడి నుంచి తిరిగి తమ పునరావాస గ్రామానికి వచ్చారు. ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల పునరావాస ప్రాంతాల్లో సరైన మౌలిక సదుపాయాలు లేవని, పిల్లలు చదువుకుందామన్న పాఠశాల లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒక అంగన్వాడి కేంద్రం మాత్రమే ఉందని, పెద్దపిల్లలను సమీపంలో ఉన్న గ్రామ పాఠశాలకు పంపిస్తున్నట్టు వివరించారు. తమ కోసం నిర్మించిన పక్కా గృహాలు కూడా

సరిగా లేవని పగుళ్లు వచ్చినట్టు చూపించారు. గోడలు కిటికీలు బాత్రూంలు కూలిపోయే స్థితికి వచ్చాయన్నారు. తాగునీటి సమస్య తీవ్రతరంగా ఉన్న వేళ హైటికాస్ స్వచ్ఛంద సంస్థ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిందని వివరించారు. పాడి పశువులు సైతం మేత కొరత ఉందన్నారు. సమీప గ్రామాల్లోని పొలాల్లోకి వెళ్లి కొనుక్కుంటున్నట్టు వాపోయారు. రకరకాల సమస్యలతో ఇబ్బందులకు గురవడం.. ఉపాధి లేక ఆవేదనతో పదిమంది వరకు మరణించారని మరికొందరు వాపోతున్నారు. పాత మైసంపేట రాంపూర్ గ్రామాల్లో పట్టా భూములు ఉన్నాయని ఆ భూముల్లో మంచి పంటలు పండేవని వివరించారు. ఏడాదిలో మూడు పంటలు తీసేవారమని, పులుల ఆవాసం పేరిట తరమిలేశారని అంటున్నారు. ఇస్తామన్న భూమి, పరిహారం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కూలీనాలి చేసుకుంటూ బతుకుతున్నామని, అది కూడా సరిగా దొరకడం లేదన్నారు. పిల్లల చదువులు చిద్రమవుతున్నాయని బడి కట్టిస్తామని చెప్పి ఎలాంటి నిర్మాణాలు చేయలేదన్నారు. అందుకే తాము కొంతమంది పాత గ్రామానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకుని అక్కడ గుడిసెలు వేసుకుంటామన్నారు. మళ్లీ అధికారులు వచ్చి రిక్వస్ట్ చేస్తే తిరిగి వచ్చినట్టు వివరించారు. ఈసారి కచ్చితంగా భూమి పట్టాలు, పరిహారం అందజేస్తామని చెప్పడంతో ఒప్పుకున్నట్టు తెలిపారు. వారంలోపు పరిహారం ఇవ్వకుంటే ఎవరు చెప్పినా వినమని పాత గ్రామానికి వెళ్లి భూములు సాగుచేసుకుంటామంటున్నారు. ఈ గ్రామాల సమస్యలపై అటవీ అధికారులు స్పందించారు. హైటికాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు కడెం మండల రేంజ్ అధికారి గీతారాణి. త్వరలోనే పట్టా పాస్ బుక్కులు, పరిహారం ఇస్తామని తెలిపారు. మద్దిపడగ సమీపంలో 263 ఎకరాల్లో భూములను సాగుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రత్యేక ప్యాకేజీని కూడా అందజేస్తామన్నారు. గ్రామస్తులు మాత్రం వారంలోపు డిమాండ్‌లు నెరవేర్చాలని అల్టిమేటం జారీ చేశారు.

## సున్నం చెరువు నీరు తాగొద్దు..

హైదరాబాద్, జూన్ 30 హైదరాబాద్ లోని మాధాపూర్ సున్నం చెరువులోని నీటి వాడకంపై హైడ్రా హెచ్చరికలను జారీ చేసింది. కొందరు వ్యాపారులు? చెరువు చెంత బోర్లు వేసి? ప్రజల ఆరోగ్యానికి కన్నం పెడుతున్నారని తేల్చింది. కలుషిత జలాలతో మాధాపూర్ పరిసరాల్లో ఉన్న హాస్టల్స్ విద్యార్థుల భవిష్యత్ ను అనారోగ్యం పాలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ చెరువును పునరుద్ధరించే క్రమంలో హైడ్రా అధికారులు.. ఇక్కడి భూగర్భ జలాలు ఎంతటి ప్రమాదకర స్థాయిలో ఉన్నాయో అనే అంశాన్ని పీసీబీ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) ద్వారా పరీక్షించింది. తాగునీటిగా సరఫరా చేస్తున్న ట్యాంకర్లలోని నీటి నమూనాలపై అధ్యయనం చేయించింది. సీసం, కాడ్మియం, నికెల్ లోహాల మోతాదులు అధికంగా ఉన్నాయని ఈ పరిశోధనల్లో వెల్లడైంది. ఇవి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పీసీబీ హెచ్చరించింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఉండాల్సిన మోతాదులో కాకుండా.. రెండింతలు, మూడింతలు, 12 రెట్లు అధికంగా ఉండి ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయని పీసీబీ పరిశోధనల్లో వెల్లడైంది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఒక లీటరు నీటిలో 0.01 మిల్లీగ్రాముల సీసం వరకూ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. కాని సున్నం చెరువు చుట్టూ ఉన్న బోరు నీటిలో 0.073 - 0.122 ఉన్నట్టు పీసీబీ గుర్తించింది. అంటే అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఫర్వాలేదు అనుకునే స్థాయిలో 7 నుంచి 12 రెట్లు అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. దీంతో పిల్లల మెదడు చురుకుతనంపై ప్రభావం చూపుతోంది. జ్ఞాపిక శక్తిని తగ్గిస్తుంది. రక్తహీనతకు కారణమవ్వడమే కాకుండా.. బాల్యం, యవ్వన దశలోనే కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, సంతానోత్పత్తిపైనా ప్రభావం చూపుతాయని వైద్యులు చెబుతున్నారు. కాడ్మియం 0.003 వరకూ ఉన్న ఫర్వాలేదు అని అంతర్జాతీయ ప్రమాణాలు చెబుతున్నాయి. అయితే సున్నం చెరువు పరిసరాల్లోని బోరు వాటర్లో 0.007 - 0.010 ఉన్నట్టు వెల్లడైంది. 2 - 3 రెట్లు అధికం ఉంది. అధిక మొత్తంలో ఉన్న కాడ్మియం మూత్రపిండాలపై ప్రభావం చూపుతుంది. మూత్రం ద్వారా ప్రొటీన్లు పోవడంతో ఎముకుల బలహీనతకు దారి తీస్తుంది. క్యాన్సర్ వ్యాధికి కారణమవుతుందని ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ వెల్లడించింది. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం?. ఒక లీటరు నీటిలో 0.02 మిల్లీగ్రాముల మోతాదులో నికెల్ ఉంటే ఫర్వాలేదు. కానీ సున్నం చెరువు చెంత ఉన్న బోర్లలో 0.038 - 0.046 అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. అంటే 2 రెట్లు అధికంగా ఉన్నట్టు వెల్లడైంది. మనం తాగే నీటిలో నికెల్ ఎక్కువ ఉంటే.. చర్మ సంబంధిత వ్యాధులతో పాటు.. కాలేయం దెబ్బతింటోంది. తద్వారా మూత్రపిండాలు దెబ్బతింటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధిక ఒత్తిడికి గురై చిన్న వయసులోనే రక్తపోటుకు కూడా కారణమౌతుందని వైద్యులు చెబుతున్నారు. మరోవైపు సున్నం చెరువు చెంత బోరు నీటిని తాగునీటి అవసరాలకు అమ్ముతున్నవారిపై పోలీసు కేసులను కూడా హైడ్రా నమోదు చేయించింది. ఈ ఏరియాలో ఉండే వాళ్లు? నీటి వాడకం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నగరంలో చేపడుతున్న 6 చెరువుల (మాధాపూర్లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్పల్లి నల్లచెరువు, ఉప్పల్లోని నల్లచెరువు, అంబర్పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమ్రుక్ నుద్దౌలా చెరువు) పునరుద్ధరణలో సున్నం చెరువు ఉంది. శేరిలింగంపల్లి, కూకట్ పల్లి మండలాల సరిహద్దులోని గుట్టల బేగంపేట, అల్లాపూర్ గ్రామాల మధ్య సున్నం చెరువు 32.60 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువును కాలుష్యం నుంచి కాపాడి.. మంచి నీరు నిలిచేలా దాదాపు రూ. 10 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని హైడ్రా ఓ ప్రకటన ద్వారా వెల్లడించింది.

## స్థంభానికి ఢీకొట్టిన కారు..ఒకరు మృతి

హైదరాబాద్,బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో వచ్చిన కారు ఉషా ఫ్యాన్ కంపెనీ ముందు గల స్తంభానికి ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తుల్లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి ముస్తాక్(19) అనే యువకుడుగా గుర్తించారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## దూకుడు పెంచిన సిట్...

హైదరాబాద్, జూన్ 30 తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే కీలక సమాచారాన్ని రాబట్టింది. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావించిన మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ టి. ప్రభాకర్ రావుని కూడా ఇటీవలే అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చే స్టేట్మెంట్ల ఆధారంగా ఈ కేసులోని మూలాలను వెలికి తీయాలని భావిస్తోంది. అయితే సిట్ విచారణలో ఆయన సరైన సమాధానాలు చెప్పటం లేదన్న వార్తలు కూడా బయటికి వస్తున్నాయి. ఓవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న పోలీసు అధికారులను విచారిస్తూనే?. మరోవైపు బాధితుల వివరాలను కూడా సిట్ సేకరిస్తోంది. ఇందులో సినీ, రాజకీయ, మీడియా, వ్యాపారవేతలతో పాటు పలువురు ప్రముఖులు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలకు సిట్ నోటీసులు జారీ చేసింది. వీరి నుంచి స్టేట్మెంట్లను రికార్డు చేసింది. ప్రస్తుతం ఈ కేసులో బాధితుల వాంగ్మూలాల సేకరణ ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగానే బీజేపీకి చెందిన ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావ్ స్టేట్మెంట్లను సిట్ నమోదు చేసింది. ఇప్పటికే ఈ కేసులో మాజీ మంత్రి, ప్రస్తుతం ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్ నుంచి కూడా వాంగ్మూలాలను సేకరించింది. ఇక ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీగా ఉన్న రాధాకృష్ణ వాంగ్మూలాన్ని కూడా జూన్ 27వ తేదీన నమోదు చేసింది. 600కుపైగా బాధితులతో కూడిన ఓ జాబితాను కూడా సిట్ సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ జాబితా ఆధారంగా నోటీసులు జారీ చేస్తూ విచారిస్తోంది. వారి వాంగ్మూలాలను కూడా నమోదు చేస్తోంది. త్వరలోనే మరికొంతమంది రాజకీయ నాయకుల నుంచి వాంగ్మూలాలను సేకరించే అవకాశం ఉంది. ఫోన్ ట్యాపింగ్ బాధితుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎక్కువ మంది నేతలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావ్ తో కూడిన టీమ్ నిరంతరం పని చేసినట్లు సిట్ గుర్తించింది. దాదాపు 4 వేలకు పైగా ఫోన్లు ట్యాప్ అయినట్లు సిట్ వర్గాల మేరకు తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధిక సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేసినట్టు సిట్ గుర్తించింది. సిట్ విచారణతో పాటు బయటికి వస్తున్న వార్తల ఆధారంగా చూస్తే?. ఈ కేసులో బాధితుల సంఖ్య భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పటివరకు అరెస్ట్ చేసిన వారితోనే నిందితుల సంఖ్య ఆగిపోతుందా?? లేక మరికొంత మంది పేర్లు తెరపైకి వస్తాయా అనేది కూడా ఆసక్తికరంగా మారింది. ఇక 2022లో తెలంగాణలో సంచలనం సృష్టించిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై కూడా సిట్ అధికారుల ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో అప్పటి సీఎంగా ఉన్న కేసీఆర్? కొన్ని వీడియోలను విడుదల చేశారు. కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియోలపై కూడా సిట్ ఆరా తీస్తోంది. ముఖ్యంగా? కేసీఆర్ రిలీజ్ చేసిన ఆడియో, వీడియో రికార్డింగులు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఫోకస్ పెట్టింది. ఈ కేసు ఆధారంగా కీలక సమాచారం కూడా రాబట్టవచ్చని సిట్ భావిస్తోంది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత? ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంది. మొత్తం ఎపిసోడ్ పై సిట్ విచారణకు ఆదేశించింది. అప్పట్నుంచి? ఈ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావ్ అనే అధికారితో అరెస్టుల పర్వం మొదలైంది. ఆ తర్వాత ఇద్దరు అదనపు ఎస్పీలను కూడా సిట్ అరెస్ట్ చేసింది. ఆ తర్వాత మరికొంత మంది అధికారులు కూడా అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం బాధితుల నుంచి సిట్ సేకరిస్తున్న వాంగ్మూలాల ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. చర్యలు తీసుకునే విషయంలో కేవలం అప్పటి పోలీసుల అధికారుల వరకే ఈ వ్యవహారం పరిమతవుతుందా..? లేక అప్పటి ప్రభుత్వంలోని కీలక నేతల వరకు వస్తుందా అనేది ఉత్కఠను రేపుతోంది?!

## ఏకగ్రీవం కోసం కసరత్తు...

హైదరాబాద్, జూన్ 30)తెలంగాణలో బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఉత్కంఠ రేపుతున్న పోటీ, ఢిల్లీ నేతల సమన్వయం, సామాజిక సమీకరణాలతో కూడిన ఎన్నిక ప్రక్రియ హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండటం, రాష్ట్రంలో పెరుగుతున్న రాజకీయ ప్రాధాన్యంతో అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ కీలకంగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు ఒకేసారి నోటిఫికేషన్ జారీ అయింది. నామినేషన్ ప్రక్రియ సోమవారం మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు వస్తే, మంగళవారం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల పరిశీలకురాలిగా కర్ణాటకకు చెందిన శోభ కరంద్లాజే నియమితులయ్యారు. ఈ ప్రక్రియలో ఢిల్లీ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తూ, ఏకగ్రీవ ఎన్నికకు ప్రాధాన్యం ఇస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ, ఏకగ్రీవ ఎన్నికే లక్ష్యమని వ్యాఖ్యానించారుతెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పలువురు సీనియర్ నేతలు పోటీలో ఉన్నారు. రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అర్వింద్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్లు ముందున్నాయి. అయితే, ఢిల్లీ సమాచారం ప్రకారం, ధర్మపూరి అర్వింద్, ఈటల రాజేందర్‌లో ఒకరికి అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ ఇద్దరూ తమ సొంత సామాజిక సమీకరణాలు, రాజకీయ అనుభవంతో పార్టీలో బలమైన స్థానం కలిగి ఉన్నారు. ధర్మపూరి అర్వింద్: నిజామాబాద్ ఎంపీగా బలమైన స్థానిక పట్టు, యువ నాయకత్వం, దూకుడైన రాజకీయ శైలి ఆయన సానుకూల అంశాలు. ఈటల రాజేందర్: మల్కాజ్‌గిరి ఎంపీగా, గతంలో టీఆర్ఎస్‌లో కీలక నేతగా ఉన్న అనుభవం, సమన్వయ నైపుణ్యం ఆయన బలం. బీజేపీ అధ్యక్ష ఎన్నికలో సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, కమ్మ వంటి సామాజిక వర్గాల సమతుల్యతను పరిగణనలోకి తీసుకుంటూ నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ నేతలు భావిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోటీ పడేందుకు అనుకూలమైన నాయకత్వం అవసరమని పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఒకవైపు బండి సంజయ్ పేరు కూడా గట్టిగా వినిపించినప్పటికీ, ఢిల్లీ నేతలు ఈ విషయంలో గుంభనంగా ఉన్నారు. పార్టీలో ఐక్యత, సమన్వయం, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు, భవిష్యత్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటున్నారు. బీజేపీ అధిష్టానం ఏకగ్రీవ ఎన్నికకు ప్రాధాన్యం ఇస్తోంది. నామినేషన్ ప్రక్రియలోనే ఢిల్లీ నేతలు కీలక మంత్రాంగం సాగిస్తున్నారు. అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న నేతలు చివరి నిమిషంలో తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జులై 1న కొత్త అధ్యక్షుడి పేరు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం పార్టీలో ఐక్యతను, రాష్ట్రంలో రాజకీయ బలాన్ని పెంచే దిశగా ఉంటుందని భావిస్తున్నారు. తెలంగాణలో బీజేపీ బలోపేతం కావాలంటే, సమన్వయ నైపుణ్యం, స్థానిక రాజకీయ డైనమిక్స్‌ను అర్థం చేసుకునే నాయకత్వం కీలకం. ధర్మపూరి అర్వింద్ యువ శక్తిని, దూకుడును తెస్తే, ఈటల రాజేందర్ అనుభవం, సమన్వయ నైపుణ్యంతో పార్టీని ఏకతాటిపై నడిపే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి అధ్యక్షుడి పాత్ర కీలకం. ఢిల్లీ నేతలు ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

## గోరింటా పూసింది కొమ్మా లేకుండా..

### -ఆషాడమాసంలో గోరింటాకు ఎందుకు పెట్టుకోవాలి?

ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు... గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాఢం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరమంటూ పెద్దలు చెపుతూ ఉంటారు. ఎందుకంటే...జ్యేష్ఠ మాసంలో కురవడం మొదలైన వర్షాలు ఆషాఢం నాటికి ఊపందుకుంటాయి. అలా తరచూ వర్షపు నీటిలో నానక తప్పదు. ఇక పొలం పనులు చేసుకునేవారు, ఏరు దాటాల్సి వచ్చేవారు... ఈ కాలంలో కాళ్లూ, చేతులను తడపకుండా రోజుని దాటలేరు. అలాంటి సమయంలో చర్మవ్యాధులు రావడం, గోళ్లు దెబ్బతినడం సహజం. గోరింటాకు ఈ ఉపద్రవాన్ని కొన్ని రోజుల పాటు ఆపుతుంది. ఆషాఢమాసం నాటికి గోరింట చెట్టు లేత ఆకులతో కళకళలాడుతూ ఉంటుంది. ఆ సమయంలో గోరింటను కోయడం వల్ల చెట్టుకి ఏమంత హాని కలుగదు. పైగా లేత ఆకులతో చేతులు ఎర్రగా పండుతాయి. ఆషాఢం నాటికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోతుంది. వాతావరణంలో అకస్మాత్తుగా వచ్చే ఈ మార్పు వల్ల శరీరంలో కఫసంబంధమైన దోషాలు ఏర్పడతాయి. గోరింటాకుకి ఒంట్లోని వేడిని తగ్గించే గుణం ఉంది. అలా బయట వాతావరణానికి అనుగుణంగా మన శరీరాన్ని కూడా చల్లబరిచి దోషాలబారిన పడకుండా చేస్తుంది గోరింట. ఆషాఢంలో కొత్త పెళ్లి కూతుళు తమ పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆ సమయంలో తమ చేతులకు పండించుకునే గోరింట, వారికి తమ సౌభాగ్యాన్ని గుర్తుచేస్తుంది.

## కారు పార్టీకి లైఫ్ అండ్ డెత్‌గా జూబ్లీహిల్స్ బైపోల్..

హైదరాబాద్, జూన్ 30 అసలే సిట్టింగ్ సీటు. పైగా పార్టీ ఎమ్మెల్యే చనిపోయారన్న సానుభూతి. అన్నింటికన్నా మించి అధికార కాంగ్రెస్ అన్నింట్లో ఫెయిల్ అయిందని చెబుతున్నాం. ఇలాంటి సమయంలో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి తీరుతామంటోంది బీఆర్ఎస్ పార్టీ. బైపోల్‌లో గెలిచి కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని..అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్సేనన్న సంకేతాన్ని ప్రజల్లోకి పంపించాలని భావిస్తోందట. ఈ ఉపఎన్నికను లైఫ్ అండ్ డెత్‌గా తీసుకుంటోందట కారు పార్టీ.రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు జూబ్లీహిల్స్ ఎన్నికలు సెమీఫైనల్‌గా ఫీల్ అవుతోందట. ఈ ఎన్నికలో గెలవకపోతే క్యాడర్, లీడర్లు ఇంకా చేజారిపోయే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారట. అందుకే ఏం చేసైనా..ఎలాగైనా సిట్టింగ్ సీటును నిలబెట్టుకుని క్యాడర్, లీడర్లతో పాటు..ప్రజల్లోనూ బీఆర్ఎస్ మళ్లీ రాబోతుందన్న నమ్మకం కలిగించాలని ఫిక్స్ అయిందట. అందుకోసం బైపోల్ స్ట్రాటజీపై పెద్ద కసరత్తే చేస్తున్నారట బీఆర్ఎస్ ముఖ్యనేతలు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సమన్వయ బాధ్యతలు ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాసోజు శ్రవణ్‌లకు అప్పగించారట. పైగా డివిజన్‌ల వారీగా మాగంటి గోపినాథ్ సంస్మరణ సభలను నిర్వహిస్తున్నారు. ఇక పబ్లిక్ పల్స్ తెలుసుకునేందుకు ఇప్పటికే జూబ్లీహిల్స్‌లో సర్వే చేయించిన బీఆర్ఎస్‌కు..పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందంటున్నారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపితే..సానుభూతితో పాటు ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న నమ్మకం, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి తమను గెలిపిస్తుందని భావిస్తున్నారట గులాబీ లీడర్లు. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ సర్వే రిపోర్ట్ కూడా కారు పార్టీకే సానుకూలంగా ఉందంటున్నారు బీఆర్ఎస్ లీడర్లు. జూబ్లీహిల్స్ బైపోల్‌ను చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకుంటున్నారట కారు పార్టీ నేతలు. ఇప్పటివరకు బీఆర్ఎస్ ఏ బైపోల్‌ను ఫేస్ చేసినా అయితే కేటీఆర్ లేకపోతే హరీశ్‌రావు ఇంచార్జ్‌గా ఉంటూ వచ్చారు. కానీ జూబ్లీహిల్స్‌కు వచ్చేసరికి కేటీఆర్, హరీశ్ ఇద్దరినీ రంగంలోకి దించాలని భావిస్తున్నారట గులాబీ బాస్. బోరబండ, రహ్మత్ నగర్, జూబ్లీహిల్స్ బస్తీల్లో హరీశ్‌రావుకు.. యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్ క్లాస్ ఏరియాల్లో కేటీఆర్‌కు బాధ్యతలు అప్పగిస్తారని అంటున్నారు. ఈ ఇద్దరు నేతలతో అటు క్లాస్, ఇటు మాస్ పబ్లిక్‌ను అట్రాక్ట్ చేసి ఈ ఎన్నికల్లో గట్టెక్కాలని ప్లాన్ చేస్తున్నారట గులాబీ బాస్. గతంలో జరిగిన ఏ ఉప ఎన్నికలో కూడా కేటీఆర్, హరీశ్ ఒకే నియోజకవర్గంలో పని చేయలేదు. నారాయణ్‌ఖేడ్ మొదలు..కంటోన్మెంట్ వరకు..ఏ ఉపఎన్నిక అయినా అయితే కేటీఆర్ లేకపోతే హరీశ్‌రావుకు బాధ్యతలు ఇస్తూ వచ్చారు కేసీఆర్. ఫస్ట్ టైమ్ జూబ్లీహిల్స్ బైపోల్ బాధ్యతలను ఇద్దరు నేతలకు అప్పగించనున్నారట. సేమ్‌టైమ్ ఎక్కువ శాతం రోడ్ షోలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అనుకుంటున్నారట. ప్రతీ డివిజన్‌కు ఓ మాజీ మంత్రిని ఇంచార్జ్‌గా నియమించి..అవసరమైతే జిల్లాల నుంచి క్యాడర్, లీడర్లను తెప్పించి డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని స్కెచ్ వేస్తున్నారట. ప్రతీ వంద ఓటర్లకు ఓ అబ్జర్వర్‌ను పెట్టి..సాధ్యమైనంత ఎక్కువ మంది ఓటర్లను కలిసి భారీ మెజార్టీతో గెలిచే ప్లానే వేస్తోందట బీఆర్ఎస్ పార్టీ. గ్రేటర్‌లో తాము చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వచ్చాక తెచ్చిన హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో చేసిన నష్టాన్ని వివరించాలని పకడ్బందీ వ్యూహం రచిస్తోందట కారు పార్టీ. మరీ బీఆర్ఎస్ వ్యూహాలు ఎంత వరకు సక్సెస్ అవుతాయో.. బైపోల్‌లో గెలుపోటములు ఎలా ఉంటాయో చూడాలి

## మా భూములకు పట్టాలున్నాయి

హైదరాబాద్,సున్నం చెరువు లో హైడ్రా కూల్చివేతలను ప్లాట్ ఓనర్స్ అడ్డుకున్నారు. జేసీబీ లకు అడ్డుపడడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మావి రిజిస్టర్ భూములు. 1956 నుండి మాకు పత్రాలు ఉన్నాయి. రాష్ట్ర ఉద్యోగుల గృహ నిర్మాణ కో ఆపరేటివ్ సొసైటీ విక్రయిస్తేనే కొనుగోలు చేసామని వారన్నారు. శేరిలింగంపల్లి మండల్ గుట్టల బేగంపేట్ సర్వే నెంబర్ 12,13 మొత్తం 23 ఎకరాల లే అవుట్.. 230 ప్లాట్ ఓనర్స్ ఉన్నాం. ప్రతి ఏడాది జీహెచ్ంసికి పన్ను కడుతున్నాము.. మరి హైడ్రా ఏ విధంగా మా భూములు లాక్కుంటుంది. మాకు ఒక నోటీసు కూడా లేదు. కోర్ట్ లో పోరాడుతున్నవారిని మాత్రం ఇబ్బందులు పెడుతున్నారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

విజయవాడ ,జూన్ 30 ఆంధ్రప్రదేశ్‌లో మరో ఎన్నికల హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని ప్రారంభించాలని చూస్తున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు చాలా రాష్ట్రాల్లో ఈ పథకాన్ని అమలు చేసినా ఏపీ అత్యుత్తమం అవుతుందని చంద్రబాబు చెబుతున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో ఈ ఉచిత బస్ పథకం అమలు అవుతోంది. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధానం పాటిస్తున్నారు. అన్నింటిపై అధ్యయనం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని మహిళలంతా ఆనందపడేలా ఉంటుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక కష్టాలు ఇంకా వెంటాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అయినా వాటిని అధిగమించి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చాలా వరకు అమలు చేశామని ఇప్పుడు బస్ పథకాన్ని అమలు చేయబోతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం అమలు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఎక్కడా ఎవరూ అసంతృప్తి లేకుండా పక్కా ప్రణాళికతో అమలు చేయబోతున్నట్టు తెలిపారు. ఉచిత బస్ హామీ అమలు అయితే రద్దీ పెరుగుతుందని అందుకు తగ్గట్టు బస్‌లు కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరం అయితే అద్దెకు తీసుకోవాలని సూచించారు.ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్ధత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.అయితే రాష్ట్రంలో దాదాపు 90 శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్‌లు ఎక్కుతారని చంద్రబాబు అంచనా వేశారు. ఇప్పటికే ఏటా దాదాపు 43కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు పథకం అమలు చేస్తే కచ్చితంగా ఇది 75 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ఆర్టీసీని సిద్ధం చేయాలని సీఎం సూచించారు. ఇప్పుడు ఉన్న బస్‌లు అందుకు సరిపోవని అంచనాకు వచ్చారు. కొత్తగా దాదాపు 2500 బస్‌లు కొనుగోలు చేయాల్సి వస్తుందని దీనికి వెయ్యి కోట్లు ఖర్చు అవుతుందని తేల్చారు. ఈ విషయంలో వివిధ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు చంద్రబాబు. వచ్చే వారం సమీక్ష నాటికి వీటిపై సమగ్రంగా దర్యాప్తు చేసి నివేదికతో రావాలని సూచించారు. ఇకపై ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసే బస్‌లు అన్నీ ఈవీలై ఉంటాయన్నారు. ఇప్పుడు ఉన్న బస్‌లను కూడా ఈవీలుగా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈవీల కొనుగోలు విషయంలో ఉన్న ప్రతిపాదనలు పరిశీలించాలన్నారు. బ్యాటరీతో కొనుగోలు చేస్తే ఎంత ఖర్చు అవుతుంది.

## నారాయణస్వామి సన్యాసమేనా

తిరుపతి ,జూన్ 30 వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారాయణ స్వామి యాక్టివ్ గా ఉన్నారు. మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అయితే ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మద్యం స్కామ్ కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఆయన పత్తా లేకుండా పోయారు. అసలు పార్టీలో ఆయన ఉన్నారా? లేదా? అన్న అనుమానం కలుగుతుంది. నారాయణస్వామి మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు లోకేశ్ మిగిలిన కీలక నేతలందరిపై విమర్శలు చేస్తూ వచ్చే వారు. జగన్ మంత్రివర్గంలో నారాయణస్వామి ఐదేళ్ల పాటు కొనసాగడానికి వెనక కూడా ఆయన సామాజికవర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడిగా ఉండటమే కారణం... కళత్తూరు నారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాల్లోకి వచ్చార. 1994, 1999లో సత్యవేడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 2009లో సత్యవేడు నియోజకవర్గం నుండి ఓడిపోయారు.. 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వై.ఎస్. జగన్ మంత్రివర్గంలో 2019 జూన్ 8న ఉప ముఖ్యమంత్రిగా, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించారంటే జగన్ ఆయనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది. నాడు చంద్రబాబుపై విరుచుకుపడిన నారాయణస్వామి గత ఏడాది నుంచి పత్తా లేకుండా పోయారు. తాజాగా తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో కనిపించారు. కానీ పెద్దగా యాక్టివ్ గా లేరు అయితే 2024 ఎన్నికల్లో నారాయణస్వామికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరినప్పటికీ అందుకు ఆయన అంగీకరించలేదు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఆయన కుమార్తెకు టిక్కెట్ ఇచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేతలు నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగా పట్టుబట్టడంతో జగన్ ఆయనను పక్కన పెట్టారు. అయినా కుమార్తెకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత శాంతించిన నారాయణస్వామి ఆమె గెలుపు కోసం పనిచేసినాఫలితం లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయం వరించింది. లిక్కర్ స్కాం పై విచారణ జరుగుతున్న సమయంలో... అయితే ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతున్న సందర్భంగా నారాయణస్వామి మౌనంగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నారాయణస్వామి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అమెరికాలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చారని, నియోజకవర్గం క్యాడర్ కు కూడా దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ విచారణ జరుగుతున్న సమయంలో ఐదేళ్ల పాటు ఆ శాఖకు మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మౌనం ఇప్పుడు అధికార పార్టీకి వరంగా మారింది. అయితే ఇక నారాయణ స్వామి రాజకీయాల నుంచితప్పుకునే ఛాన్స ఉందంటున్నారు. రాజకీయ సన్యాసం వైపు స్వామి అడుగులు వేస్తున్నారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

## మారు మారి తీరాల్సిందే

విజయవాడ ,జూన్ 30 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై చాలా వరకూ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు జనాగ్రహాన్ని ఎదుర్కొంటున్నట్లు వివిధ సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు నేడు ఎమ్మెల్యేలకు క్లాస్ పీకే అవకాశముందని తెలిసింది. జులై రెండో తేదీ నుంచి ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడానికి రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని చంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కార్యక్రమంపై సూచనలు చేయనున్నారు. ప్రభుత్వం ఏడాది కాలం నుంచి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చంద్రబాబు చెప్పనున్నప్పటికీ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశముంది. అన్ని నియోజకవర్గాల్లో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సర్వే చేయించారు. దీంతో పాటు ప్రయివేటుసంస్థ నుంచి కూడా సర్వేలు చేయించారు. అన్నింటిలో ఎమ్మెల్యేలపై ఒకటే వ్యతిరేకత. మద్యం షాపుల్లో దందా. ఉచిత ఇసుకలో దోపిడీ. కాంట్రాక్టు పనుల్లో వైసీపీ నేతలతో లాలూచీ వంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను మరిచిపోయి వైసీపీ కార్యకర్తలకు కమీషన్లకోసం కక్కుర్తి పడి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. టీడీపీకి గత ఎన్నికల్లో గెలిచిన నియోజకవర్గాల్లో కొందరు సీనియర్ నేతలు గెలిచిన చోట్ల మినహా మిగిలిన చోట్ల దాదాపు పరిస్థితి ఇలాగే ఉందన్న సర్వే నివేదికలు చంద్రబాబును కలవరానికి గురిచేశాయంటున్నారు. మళ్లీ టిక్కెట్ కావాలంటే... ఎమ్మెల్యేలను ఇప్పుడు గాడిలో పెట్టకపోతే ఇక రానున్న కాలంలో మరింత రాటు దేలి పోయి పార్టీ మరింత డ్యామేజీ అవుతుందని భావించిన చంద్రబాబు ఈ సమావేశంలో వారిపై సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మళ్లీ టిక్కెట్ కావాలంటే పనితీరు ఆధారంగానే ఎంపిక చేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తారని అంటున్నారు. పనితీరు బాగాలేకపోయినా, ఆరోపణలతో పాటు ప్రజా వ్యతిరేక ఉన్నట్లు కనిపడితే నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతానని కూడా చంద్రబాబు హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. ఇది ఫస్ట్ వార్నింగ్ కింద తీసుకోవాలని, ఏదో అనుకుని ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జిని ఎంపిక చేస్తానని కూడా చంద్రబాబు సంకేతాలు ఇచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు.నిజంగా అదే జరిగితే గెలుపు గ్యారంటీ అట ఎమ్మెల్యేల వాదన ఇలా... అయితే ఎమ్మెల్యేలు మాత్రం కార్యకర్తలు వత్తిడి తెచ్చినందుకు తాము మద్యం, ఇసుక వంటి వాటిలో తలదూర్చాల్సి వస్తుందని అంటున్నారు. ఎక్కువ మంది వ్యక్తిగత సమస్యలతో తమ దగ్గరకు వస్తున్నారని, వాటిని పరిష్కరించడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. అలాగే ద్వితీయ శ్రేణి నేతలు కూడా నియోజకవర్గాల్లో ఎవరి యాపారం వారే చేసుకుంటున్నందున తాము కొన్నింటిలో తప్పనిసరి పరిస్థితుల్లో తలదూర్చాల్సి వస్తుందని, మొన్నటి ఎన్నికల్లో గెలుపునకు తామే కారణమన్న అభిప్రాయంతో ఎక్కువ మంది ఉండటంతో వారి కోర్కెలను తీర్చలేకపోతున్నామని కొందరు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యేల వాదనలో కొంత నిజమున్నప్పటికీ డ్యామేజీ అయ్యేది పార్టీ కాబట్టి వీటి నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

## ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ ఎవరు..మళ్లీ ఆమెకే పగ్గాలు

విజయవాడ జూన్ 30 ఏకంగా 14 రాష్ట్రాలకు బీజేపీ కొత్త అధ్యక్షులను ఎన్నుకునేందుకు అంతా సిద్ధమైంది. అందులో భాగంగా జూలై 1న ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నిక కూడా జరగనుంది. ఈ సారి రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి రేసులో పలువురు ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పీవీ మాధవ్, యువనేతగా పేరు తెచ్చుకున్న విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ తరఫున పోరాటాల్లో గుర్తింపు తెచ్చుకున్న జయప్రకాశ్ నారాయణ్ వంటి నేతల పేర్లు అధ్యక్ష రేసులో వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురంధేశ్వరికి మరోసారి అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన కూడా పార్టీ అధిష్టానంలో చర్చకు వచ్చిందట. ఆమె పదవీకాలంలో పార్టీ ఓటు బ్యాంక్ క్రమంగా పెరిగిందన్న వాదన ఉంది.అధ్యక్ష ఎన్నిక కేవలం ఒక నాయకుడి ఎంపికకే పరిమితం కాదు. దీని వెనుక పార్టీ వ్యూహాత్మకంగా సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వేరువేరు సామాజిక వర్గాల ప్రాతినిధ్యం బలోపేతం చేసేందుకు బీజేపీ శ్రద్ధ చూపుతోంది. కాపు, వెలమ, బీసీ, రెడ్డి, బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన నేతల పరస్పర మద్దతు వంటి అంశాలపై కేంద్ర నాయకత్వం లోతుగా విశ్లేషిస్తోంది. రాష్ట్రంలో పార్టీ స్థిరత్వానికి, బలోపేతం దిశగా అధ్యక్ష ఎంపిక కీలకంగా మారింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు, ఆపై జరిగే 2029 అసెంబ్లీ ఎన్నికల దిశగా పార్టీని నడిపించే నేతను ప్రెసిడెంట్‌గా ఎన్నుకునే అవకాశం ఉంది.దగ్గుబాటి పురంధేశ్వరినే తిరిగి కొనసాగిస్తారని అంటున్నారు. ఆమె 2023 జూలైలో బాధ్యతలు స్వీకరించారు. బీజేపీ నియమావళి ప్రకారం రెండేళ్ల పాటు అధ్యక్ష పదవిలో ఉంటారు. అయితే మరో రెండేళ్ళ పాటు కూడా వారికి ఛాన్స్ వరుసగా ఇవ్వొచ్చు. అలా పురంధేశ్వరినే మళ్ళీ ప్రెసిడెంట్ చేయాలని పార్టీ కేంద్ర నాయకత్వం ఆసక్తిగా ఉందని అంటున్నారు. పురంధేశ్వరి 2023లో బాధ్యతలు స్వీకరించాక గతంలో ఎన్నడూ లేని విధంగా బీజేపీ ఏకంగా ఎనిమిది ఎమ్మెల్యేలు, మూడు ఎంపీ సీట్లు గెలిచింది. ఇక ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో వచ్చింది. దాంతో ఇద్దరు ఏపీ నుంచి రాజ్యసభకు వెళ్ళారుపురంధేశ్వరి బలమైన సామాజిక వర్గానికి చెందిన మహిళా నాయకులు కావడంతో పాటు నాన్ కాంట్రవర్సీ లీడర్. ఇక కేంద్రమంత్రిగా పనిచేసిన పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె. ఆ ఇమేజ్ కూడా ఆమెకు ఉంది. ఏపీలో కూటమి పార్టీల మధ్య మంచి సయోధ్య ఉంది. దానిని అలా కొనసాగించేలా ఆమె చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆమె కంటే బెటర్ ఆప్షన్ ఎవరున్నారన్న చర్చ కూడా ఉంది.వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. వంటి వాటి విషయంలో టీడీపీతో కోఆర్డినేట్ చేసుకోవాలంటే ఆమె అధ్యక్షురాలిగా ఉండటమే బెటర్ అని ఆలోచిస్తున్నారు. ఆమెను కాదని ఎవరిని తెచ్చినా మళ్లీ కొత్తగా ఉంటుందని పైగా టీడీపీతో కలసి పనిచేసే విషయంలో ఎలా ఉంటుందో అన్న చర్చ కూడా ఉంది. ఇక ఏపీలోని కూటమి పార్టీలు కూడా ఆమె అధ్యక్షురాలిగా ఉండటం పట్ల సంతృప్తిగానే ఉన్నాయంటున్నాయి. ఇలా అనేక రకాలైన ఈక్వేషన్స్‌తో ఆమెకే మళ్లీ ఛాన్స్ దక్కొచ్చన్న టాక్ వినిపిస్తోంది. మళ్లీ చిన్నమ్మకే అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తారా..కొత్త నేతకు అవకాశం ఇస్తారా అనేది చూడాలి.

## తిరుమలలో ప్రధానమంత్రి ఈ-బస్ సేవా

తిరుమల జూన్ 30 తిరుమల శ్రీనివాసుడని రోజుకు వేల మంది దర్శించుకుంటారు. ఇలా వస్తున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అయితే ఇలా భారీగా భక్తులు తరలి వస్తున్న టైంలో వివిధ ప్రమాదాలు జరుగుతున్నాయి. తొక్కిసలాట, రోడ్డు ప్రమాదాలు, జంతువుల దాడి, అనారోగ్య కారణాలు ఇలా చాలా ఘటనలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఇకపై తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వారికి బీమా సౌకర్యం కల్పించాలని టీటీడీ ప్రయత్నిస్తోంది. తిరుమలేశుడి దర్శనం కోసం రోజుకు 70వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వస్తుంటారు. వీరి సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం చాలా సౌకర్యాలు కల్పిస్తుంది. కొండపైకి చేరినప్పటి నుంచి మళ్లీ దర్శనం చేసుకొని తిరిగి వెళ్లే వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతోంది. ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ కొన్నింటిని నియంత్రించలేని పరిస్థితి నెలకొని ఉంటుంది. అందుకే అలాంటి దుర్ఘటనలు జరిగి భక్తులు మరణిస్తే వారికి మూడు లక్షల వరకు పరిహారం ఇస్తున్నారు. దీనికి బదులు మరిన్ని సౌకర్యాలతో బీమా ఫెసిలిటీ కల్పిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తోంది టీటీడీ. అలిపిరిలో భక్తులు మొదలైనప్పటి నుంచి స్వామిని దర్శించుకొని మళ్లీ తిరిగి అలిపిరి చేరుకునే వరకు బీమా వెసులుబాటు కల్పించాలని చూస్తోంది టీటీడీ. టికెట్లు తీసుకున్నప్పుడే ఈ బీమా ఆయా భక్తుల పేరున వచ్చేలా ప్రయత్నాలు చేస్తోంది. సర్వదర్శనం టికెట్లు తీసుకున్న వారిని ఏం చేయాలనే ఆలోచన చేస్తోంది. దీనిపై బీమా సంస్థలతో మాట్లాడుతున్నట్టు సమాచారం. మోరవైపు తిరుమలను పూర్తిగా కాలుష్యరహితంగా మార్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇకపై పూర్తిగా ఈవీలనే నడపాలని నిర్ణయించారు. తిరుమలలో దాదాపు 50కిపైగా ఎలక్ట్రిక్ బస్‌లు తిరుగుతున్నాయి. మరో 350 బస్‌లు అందుబాటులోకి తీసుకురావడానికి యత్నిస్తున్నారు. వీటిని విడతల వారీగా ప్రవేశపెట్టనున్నారు. ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం 750 ఈవీలను కేటాయించింది. వాటిలో 50 బస్‌లను ప్రభుత్వం టీటీడీకి ఇచ్చింది. ఇవి కాకుండా మరో 300 మంజూరు చేయాలని కేంద్రంతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పుడున్న బస్‌లు, భవిష్యత్‌లో వచ్చే 300 బస్‌ల కోసం ఛార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్నారు. అన్ని బస్‌లకు కలిపి ఒక చోట డిపో ఏర్పాటుకు రెడీ అవుతున్నారు. ఇంతలో మంగళం డిపోలో ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నారు.

## ధర్మాన దర్శన భాగ్యం ఎప్పుడో

శ్రీకాకుళం, జూన్ 30 వైసీపీ ఓటమి తర్వాత ధర్మాన పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోవడం చర్చనీయాంశమవుతోంది. ఏడాదిగా పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా ఆయన కనిపించడం లేదు. బయటి జనానికే కాదు చివరికి వైసీపీ ముఖ్య నాయకులకు కూడా ధర్మాన దర్శన భాగ్యం దక్కడం లేదట. అయితే కొత్త ప్రభుత్వానికి కాస్త టైం ఇవ్వాలి, ప్రతి అంశంలో విమర్శలు చేయకూడదని మొదట్లో ధర్మాన చెప్పడంతో క్యాడర్, లీడర్లు కూడా కరెక్టే కదా అనుకున్నారట. కానీ ఏడాది అయినా నో కామెంట్ అంటూ సైలెంట్ మోడ్‌లో ఉండటంతో ఆయన



మదిలో ఏముందో అర్థం కాక క్యాడర్ అయోమయంలో ఉందట.ప్రతిపక్షంలోకి వచ్చాక ఇప్పటి వరకు వైసీపీ అధిష్టానం పిలుపునిచ్చిన ఏ ఒక్క కార్యక్రమంలోనూ పాల్గొనలేదు ధర్మాన. దీంతో క్యాడర్‌కు రాంగ్ సిగ్నల్స్ వెళ్తున్నాయట. ఎన్నో ఎత్తు పల్లాలు చూసిన నాయకుడు ఇప్పుడు ఇలా ఎందుకు ఉన్నారంటూ అటు పొలిటికల్ సర్కిల్స్‌లో కూడా చర్చ నడుస్తోందట. ఎన్నికలకు ముందే రాజకీయాలపై ఆసక్తి పోయిందని మాట్లాడటం, ప్రభుత్వం మారి ఏడాది గడిచినా ఎవరికీ అందుబాటులో లేకుండా, ఏం చేయాలనుకుంటున్నారో చెప్పకుండా ఉండటం క్యాడర్‌కు నచ్చడం లేదట.ఆయన మౌనం ఇంకెన్నాళ్లో, అసలు ఆయన పార్టీలో ఉంటారో లేదో తెలియటం లేదట. అయితే ధర్మాన ప్రసాదరావు అంటే వయసులో పెద్దవారు. ఏజ్ సహకరించకపోవచ్చు. కనీసం ఆయన కుమారుడు రామ్‌మనోహర్ అయినా బయటకు రాకపోవడంతో..వాళ్ళు జనసేనలోకి వెళ్తారన్న ప్రచారం ఊపందుకుందట. పైగా ఆ వార్తలను ఖండించకపోవడం చూస్తుంటే ఎక్కడో తేడా కొడుతున్నట్టు అనిపిస్తోందంటున్నాయి శ్రీకాకుళం వైసీపీ శ్రేణులు.ధర్మాన ప్రసాదరావు జనసేనలో చేరుతున్నారని ప్రచారం సాగుతోంది. అంతకముందు టీడీపీలోకి వెళ్తారని ప్రచారం సాగింది. దానికి కారణం ఆయన వైసీపీతో అంటీముట్టనట్టుగా ఉండటమేనని అంటున్నారు. శ్రీకాకుళం అసెంబ్లీ సీటు టీడీపీకి అనుకూలంగా ఉంటూ వస్తోంది. టీడీపీ పుట్టాక 10 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అందులో ఏడు సార్లు టీడీపీయే శ్రీకాకుళం సీటును గెలుచుకుంది.దాంతో పాటు అక్కడ కూటమి బలంగా ఉంది. ఈ క్రమంలో వైసీపీ బలహీనంగా కనిపిస్తోందని అంటున్నారు. అందుకే ఆయన కుమారుడు ఫ్యూచర్ కోసం ధర్మాన ఆలోచిస్తున్నారని ప్రచారం సాగుతోంది. అయితే పార్టీ మారుతారన్న ప్రచారంపై కూడా ధర్మాన కలత చెందుతున్నారట. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం వైసీపీలోనే ఉంటానని సన్నిహితులతో చెబుతున్నారట. అయితే ప్రజెంట్ పాలిటిక్స్‌లో కొనసాగడం ఆయనకు ఇష్టం లేదని అంటున్నారు. నాలుగు దశాబ్దాలకు పైచిలుకు రాజకీయ జీవితం చూసిన ఆయన ఇక తాను రెస్ట్ తీసుకుందామని ఆలోచిస్తున్నారట.

## రంగంలోకి ఎన్ ఐఏ

విజయనగరం, జూన్ 30, ఏపీలో ఉగ్ర మూలాలు ఆ మధ్యన ప్రకంపనలు సృష్టించాయి. విజయనగరంలో ఉగ్ర కదలికలు రావడం కుదిపేసింది. సిరాజ్ వుర్ రెహమాన్, సయ్యద్ సమీర్ అనే ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో రెహమాన్ విజయనగరానికి చెందిన వ్యక్తిగా.. సమీర్ హైదరాబాద్ బోయగూడ కు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. వీరిద్దరూ ఉగ్రవాద కుట్రలో పాల్గొన్నట్లు పోలీసులు నిర్ధారించారు. సోషల్ మీడియా ద్వారా వీరిద్దరూ పరిచయం అయినట్టు గుర్తించారు. ఉగ్రవాద భావజాలంతో ప్రభావితమై.. దేశవ్యాప్తంగా బాంబు పేలుళ్లకు కుట్రపన్నారని తేల్చారు. ఈ క్రమంలోనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ కేసును సీరియస్ గా తీసుకుంది. జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ ఘటన చర్చకు దారితీసింది.ఈ ఏడాది మే 16న ఉగ్రవాద అనుమానిత చర్యలతో వీరిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పరిచారు. అటు తరువాత కోర్టు అనుమతితో వారిని వారం రోజులపాటు కస్టడీలోకి తీసుకొని ఔఎం, యాంటీ బాంబు స్క్వాడ్, ఇతర టెర్రరిస్ట్ నిరోధక విభాగాలు కలిపి వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టాయి. విచారణ అనంతరం కోర్టు మరోసారి రిమాండ్ విధించడంతో విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. సిరాజ్ విజయనగరం జిల్లాకు చెందిన యువకుడు. అయితే సమీర్ తో కలిపి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు సమాచారం. వీరికి ఎప్పటికప్పుడు ఇమ్రాన్ అనే హ్యాండ్లర్ ఆదేశాలు ఇస్తుంటాడు. ప్రస్తుతం ఆయన సౌదీ అరేబియాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇమ్రాన్ పంపిన డబ్బుతోనే సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసేవాడు. విశాఖలోని రంపచోడవరం అడవిలో డమ్మీ బ్లాస్ట్ నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది. సిరాజ్ ఇంట్లో నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం వంటి పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

# యువతలో డేంజర్ బెల్స్ మోగిస్తున్న యూరిక్ యాసిడ్ సమస్య.. కింకర్తవ్యమిదే!



భారతదేశంలో యువత ఇప్పుడు ఒక ప్రధానమైన అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. యువతలో యూరిక్ యాసిడ్ సమస్యలు పెరుగుతున్నాయి. యువతలో యూరిక్ యాసిడ్ సమస్య పెరగడం ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా మారుతుంది. ఈ సమస్య మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామ లోపం వంటి కారణాలతో వస్తుంది. యువతలో యూరిక్ యాసిడ్ సమస్యలు ప్రస్తుతం మారుతున్న జీవన శైలిలో యువత శారీరకంగా పెద్దగా పని చేయటం మానేశారు. ఎవరు ఏ పని చేసినా మైండ్ తో చేసే పనే తప్పా శరీర పరంగా పెద్దగా కష్టపడే పనే లేకుండా పోయింది. ఫలితంగా అనారోగ్యం యూరిక్ యాసిడ్ రూపంలో పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ సమస్య కారణంగా గౌట్, ఆర్థరైటిస్ వంటి ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. యూరిక్ యాసిడ్ సమస్యలతో ఈ వ్యాధులు ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ముందుగా యూరిక్ యాసిడ్ సమస్యలు రావడానికి గల కారణాల పైన అవగాహన పెంచుకోవడం, నిరోధక చర్యలు తీసుకోవడం అవసరమని వైద్య నిపుణులు భావిస్తున్నారు. శరీరంలో అధికంగా యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం మూత్రపిండాల వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుందని, గౌట్ ఆర్థరైటిస్ వంటి సమస్యలకు కారణమవుతుందని, ఫలితంగా అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇది మన రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. 5 ఈ కారణాలతోనే యూరిక్ యాసిడ్ సమస్య మన ఆహారపు అలవాట్లు, మన జీవనశైలి ముఖ్యంగా దీనికి కారణమని సూచిస్తున్నారు. విపరీతంగా ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం, జంక్ ఫుడ్స్ తినడం, ఎక్కువగా కూల్ డ్రింక్స్ త్రాగడం, రెడ్ మీట్ తినడం వంటి చెడు ఆహారపు అలవాట్లు యూరిక్ స్థాయిలను పెంచుతాయని చెబుతున్నారు. కొంచెం కూడా వ్యాయామం లేని, కదలని మెదలైన జీవన శైలి మన సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని చెబుతున్నారు. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించటానికి ఇలా చెయ్యండి సమతుల ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరంలోని యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. మన శరీరానికి కావలసినంత వాటర్ ను తీసుకోవడం, మంచి ఆహారపు అలవాట్లను చేసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడానికి దోహదం చేస్తుందని చెబుతున్నారు . ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించడం ద్వారా చిన్న వయసు నుండి వచ్చే అనేక అనారోగ్య సమస్యల నుండి సులభంగా బయటపడవచ్చు అని సూచిస్తున్నారు.

# రోజుకు ఎన్ని చపాతీలు..ఎప్పుడు తినాలి..? ఇలా చేస్తే ఎన్నో ప్రయోజనాలు..!!



చపాతి ఒక సమయంలో ఉత్తరాది వారు ఎక్కువగా తినేవారు. ఇప్పుడు ఆరోగ్యం కోసం దక్షిణాది లోనూ అన్నం స్థానంలో చపాతీకి ప్రాధాన్యత పెరిగింది. చపాతీల ద్వారా బరువు తగ్గవచ్చని చాలా మంది భావిస్తారు. అయితే, నిర్దేశిత పరిమితిలో.. సరైన సమయంలో చపాతీలను ఆహారంగా తీసు కుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. చపాతీల ద్వారా కావాల్సిన పోషకాలు శరీరానికి అందు తాయని వైద్యులు చెబుతున్నారు. డయాబెటీస్ తో బాధ పడుతున్న వారికి ఇది మంచి ఆహారం. గుండెకు మంచి ఆహారంగా చెప్పుకునే ఈ చపాతీలను సరైన విధానంలో తీసుకుంటే అన్ని ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. ఒక మీడియం సైజ్ చపాతీ ద్వారా మనకు సుమారుగా 100 క్యాలరీలు లభిస్తాయి. అలాగే పిండి పదార్థాలు 20 గ్రాములు, ప్రోటీన్లు 4 గ్రాములు, కొవ్వు 1 గ్రాము, ఫైబర్ 3 గ్రాములు లభిస్తాయి. అన్నంను తీసుకుంటే అందులో పిండి పదార్థాలు తప్ప ఇతర పోషకాలు ఉండవు. కనుకనే రాత్రి పూట అన్నంకు బదులుగా చపాతీలను తినాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. చపాతీల్లో విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ ఇ, స్వల్ప మొత్తాల్లో విటమిన్ కె ఉంటుంది. చపాతీల ద్వారా మనకు ఐరన్ కూడా లభిస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. చపాతీల్లో మెగ్నిషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, క్యాల్షియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. అయితే ఈ పోషకాలను పొందాలంటే చపాతీలను నూనె లేకుండా కాల్చి తినాలని, లేదంటే వీటిని కోల్పోతామని చెబుతున్నారు. చపాతీల ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాలు లభించాలంటే వాటిని నూనె లేకుండా కాల్చి తినాల్సి ఉంటుంది. ఇక చపాతీల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో పేగుల్లో ఆహారం లేదా మలం కదలిక సరిగ్గా ఉంటుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. కనుక షుగర్ ఉన్నవారికి చపాతీలు ఎంతో మేలు చేస్తాయి. దీంతో డయాబెటి స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. గోధుమ పిండిలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. చపాతీలను తినడం వల్ల అనేక మినరల్స్‌ను పొందవచ్చు. చపాతీలను రాత్రి పూట తింటుంటే అనేక లాభాలను పొందవచ్చని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

# తులసితో డయాబెటిస్ కు చెక్.. కానీ

తులసి.. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో ఔషధ గుణాలు కలిగిన ఒక పవిత్రమైన మొక్క. తులసి డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుందని పలు అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఎన్నో ఔషధ గుణాలతో ప్రసిద్ధి చెందిన తులసి మొక్క మన భారతీయ గృహాలలో సాధారణంగా ఉండే ఒక ఔషధ మొక్క. తాజా అధ్యయనాలు ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని సూచిస్తుంది. తులసి ఆకులతో షుగర్ కంట్రోల్



తులసి ఆకులు ఇన్సులిన్ సెన్సిటివిటీ ని మెరుగుపరచే సమ్మేళనాలను కలిగి ఉంటాయని, తులసి ఆకులు కణాల ద్వారా మెరుగైన గ్లూకోస్ గ్రహణానికి సహాయపడుతుందని చెబుతున్నారు. తులసి ఆకులను తీసుకున్నట్లయితే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని క్రమం తప్పకుండా తులసిని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ తగ్గాయని చెబుతున్నారు. తులసిని ఇలా తీసుకుంటే ప్రయోజనం తులసిలో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. ఇవి ఇన్సులిన్ సమర్ధతను మెరుగుపరుస్తాయి అని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. అయితే క్రమ పద్ధతిలో పరిమితంగా మాత్రమే తులసిని తీసుకోవాలని చెబుతున్నారు. తులసి యొక్క ఆక్సిడెంట్ లక్షణాలు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుండి ప్యాంక్రియాటిక్ బీటా కణాలను రక్షించగలవు అని పరిశోధనలు చెబుతున్నాయి. తులసితో ఇన్సులిన్ ప్రొడక్షన్ ఈ రక్షణ ఇన్సులిన్ స్రావం మరియు పనితీరును మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. తులసిని టీ రూపంలో తీసుకోవడం, ఖాళీ కడుపుతో ప్రతిరోజు రెండు మూడు తులసి ఆకులు నమిలి తినడం, తులసి పొడిని నీటిలో కలుపుకొని తాగడం రోజుకు ఒకటి రెండు సార్లు ఐదు నుంచి పది ఆకుల తులసి టీని తాగడం డయాబెటిస్ ను కంట్రోల్ చేయడానికి ఉపయోగ పడుతుందని చెబుతున్నారు. తులసిని మాత్రమే వాడొద్దు.. ఇలా చెయ్యండి అయితే డయాబెటిస్ బాధితులు కేవలం తులసిని మాత్రమే డయాబెటిస్ కు మందుగా ఉపయోగించకూడదు. డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి తులసిని తీసుకోవడానికి ముందు సంబంధిత వైద్య నిపుణులను సంప్రదిస్తే మంచిది. ముఖ్యంగా డయాబెటిస్ బాధితులు డయాబెటిస్ కంట్రోల్ చేసుకోవటానికి జీవన శైలిని మెరుగుపరుచుకోవాలి.

# ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఎన్నిసార్లు తినాలి?




మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఎన్నిసార్లు తినాలి అనేది కూడా తెలిసి ఉండాలి. సాధారణంగా మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే వారి శరీర పరిస్థితిని బట్టి వారి జీవన శైలిని బట్టి వారు రోజుకు ఎన్నిసార్లు తినాలి అనేది ఆధారపడి ఉంటుంది. కొందరు రోజుకు మూడు సార్లు తినడం మంచిది అని చెబితే, మరికొందరు రోజుకు 4 నుండి 5 సార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని భావిస్తారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు అవసరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో సమయానికి తినడం, ఎంత తింటున్నామో తెలియడం, ఎన్నిసార్లు తింటున్నామో తెలియడం కూడా అంతే ముఖ్యం. డైటీషియన్లు అభిప్రాయం ప్రకారం ప్రతిరోజు మూడుసార్లు సమతుల్యమైన ఆహారం తినడం చాలా మంచిదని, ఇది చాలామందికి అనుకూలమైన ఆహారమని, ఇది మంచి భోజన నియమం అని చెబుతారు. రోజుకు ఇన్నిసార్లు తింటే మంచిది రోజుకు మూడుసార్లు తినే ఆహారం ఉన్న శక్తి స్థాయిలను నిర్వహించడంలో మన శరీరంలో మెటబాలిజంను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని చెబుతారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తుంది. ఇక ఈ మూడు భోజనాలకు మధ్య ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవడం కూడా మంచి ప్రయోజనాలను ఇస్తుంది. పండ్లు లేదా గింజలు వంటి ఆహార పదార్థాలను ఈ మూడు భోజనాల మధ్యలో తీసుకుంటే మంచిదని చెబుతారు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "పాకిస్థాన్ కు చైనా 3.4 బిలియన్ డాలర్ల భారీ సాయం.. భారత్ పై బిగ్ స్కెచ్..!" తక్కువ వ్యవధిలో ఎక్కువ సార్లు తినడం వారికి మేలు ఇక ఆహారాన్ని తీసుకునేటప్పుడు ఒకటేసారి ఎక్కువ మొత్తంలో ఆహారాన్ని తీసుకోకుండా, తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు ఆహారాన్ని తీసుకుంటే బరువు పెరగకుండా ఉండడానికి ఇది దోహదం చేస్తుందని చెబుతారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రిపూట భోజనం సాధారణమైన ఆరోగ్యకరమైన జీవన శైలికి సరిపోతుంది. శ్రమ చేసే వారికి, బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారికి, తక్కువ ఆహారాన్ని, తక్కువ వ్యవధిలో ఎక్కువ సార్లు తినడం మేలు చేస్తుందని చెబుతారు. ఆహారం ఇలా ఉండేలా ఉంటే మంచిది ఇక ఆహారం తీసుకునేటప్పుడు ప్రతి ముద్దను నమిలి తినడం వల్ల ఇది జీర్ణక్రియకు తోడ్పడుతుంది. అంతేకాదు ఆహారం తీసుకునేటప్పుడు ఆకలిగా ఉన్నప్పుడు మాత్రమే ఆహారం తీసుకోవాలని, ఆకలి లేనప్పుడు బలవంతంగా ఆహారం తినడం మంచిది కాదని కూడా చెబుతున్నారు. తీసుకునే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, లీన్ ప్రోటీన్లు ఆహారంలో ఉండేలాగా చూసుకోవాలని చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ లు, ప్రాసెస్ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలని కూడా సూచిస్తున్నారు.

# మందులతో కాదు ఈ ఆహారాలతో హైబీపీ కంట్రోల్ అవుతుంది.. ట్రై చెయ్యండి!



భారతదేశంలో అధిక రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ ఒక సాధారణ ఆరోగ్య సమస్య. అయితే దేశంలో హైబీపీ కేసులు పెరుగుతున్న క్రమంలో ఇది తీవ్ర ఆరోగ్య సమస్యగా పరిణమిస్తోంది. హై బీపీని తగ్గించుకోవడం కోసం నిత్యం మనం కొన్ని ఆహారాలను మన డైట్ లో చేర్చడం రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆకుకూరలు మన ఆహారంలో ఆకుకూరలను చేర్చటం మనకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇది మన బీపీని కంట్రోల్ చేస్తుంది. పాలకూర, బచ్చలి కూర, తోటకూర వంటి ఆకుకూరలు పొటాషియం పుష్కలంగా ఉండడంతో, ఎక్కువ సోడియంను తొలగించడానికి దోహదం చేస్తాయి. తద్వారా ఇది మన రక్తపోటును నియంత్రిస్తాయి. ఈ పండ్లతో హైబీపీ కంట్రోల్ మనం తీసుకునే ఆహారంలో కొన్ని రకాల పండ్లు కూడా మన హైబీపీని కంట్రోల్ చేయడానికి ఉపయోగపడతాయి. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో బ్లూ బెర్రీలు ఫ్లేవనాయిడ్లను కలిగి ఉండి బీపీని తగ్గించడానికి దోహదం చేస్తాయి. అరటిపండ్లు కూడా పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల మన రక్తపోటు స్థాయిలను గణనీయంగా నియంత్రిస్తాయి. బీపీని కంట్రోల్ చేసే ఆహారాలలో ఇది బెస్ట్ మనం ఆహారంలో తీసుకునే బీట్రూట్ రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. బీట్రూట్లో నైట్రిక్ ఆక్సైడ్ అధికంగా ఉంటుంది. ఇది రక్తనాళాలను తెరవటంతో పాటు రక్తపోటును తగ్గించడానికి దోహదం చేస్తుంది. బీట్రూట్ జ్యూస్ ను తాగినా, లేక బీట్రూట్ ను సలాడ్లలో భాగంగా తీసుకున్నా రక్తపోటు కంట్రోల్లో ఉంటుంది. ఖనీలివతీవట ఃఎ వెల్లుల్లి, ఓట్స్ తో బీపీకి చెక్ వెల్లుల్లి హైబీపీని తగ్గించడానికి బాగా ఉపయోగపడుతుంది. వెల్లుల్లిని ఆహారంలో భాగంగా చేసుకోవడం రక్తపోటును నియంత్రిస్తుంది. ఓట్స్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మాత్రమే కాక రక్తపోటును కూడా తగ్గిస్తాయి. ఓట్స్ లో బీటా గ్లూకాన్ లు ఉంటాయి. ఇవి రక్తపోటును కంట్రోల్ చేస్తాయి. ఈ నట్స్, సీడ్స్ బెస్ట్ మన ఆహారంలో భాగంగా చేసుకునే సీడ్స్ , నట్స్ కూడా హైబీపీని కంట్రోల్ చేయడానికి దోహదం చేస్తాయి. బాదంపప్పు, వాల్నట్స్ మెగ్నీషియం పుష్కలంగా ఉండటం వల్ల ఇది రక్తపోటును కంట్రోల్ చేస్తుంది. ఇక ఫ్లాక్స్ సీడ్స్ కూడా హైబీపీని కంట్రోల్ చేసే ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. డార్క్ చాక్లెట్ డార్క్ చాక్లెట్ కూడా హైబీపీని కంట్రోల్ చేస్తుంది. 70 శాతం కోకో కలిగిన డార్క్ చాక్లెట్ ఫ్లేవనాయిడ్ లను కలిగి ఉంటుంది. ఇవి రక్తపోటును తగ్గించడానికి దోహదం చేస్తాయి. కనుక పైన పేర్కొన్న ఆహారాలను మన డైట్ లో భాగంగా చేర్చుకుంటే హైబీపీని కంట్రోల్ చేయవచ్చు.




# ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగే పండగ

## కన్నప్పలో అదరగొట్టేలా రుద్ర పాత్ర




విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలఅయింది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా మోహన్ బాబు నిర్మించారు. మలయాళ స్టార్ మోహన్ లాల్, బాలీవుడ్ బడా స్టార్ అక్షయ్ కుమార్, రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించిన ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున రిలీజ్ చేయగా ప్రీమియర్స్ ను మంచి స్పందన రాబట్టింది. ముఖ్యంగా తమిళ నటుడు శరత్ కుమార్ ఈ సినిమాలో నాథనాధుడి క్యారక్టర్ లో గంబీరమైన వాయిస్ తో మెప్పించాడు. అలాగే కలెక్షన్ కింగ్ మోహన్ బాబు తనదైన డైలాగ్ డెలివరీతో అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ తో మహాదేవ శాస్త్రిగా జీవించేసాడు. హీరోయిన్ ప్రీతి ముకుందన్ ఛాలెంజింగ్ పాత్రలో ఒదిగిపోయింది. ఇక మరి ముఖ్యంగా చెప్పుకోవాల్సింది రెబల్ స్టార్ ప్రభాస్. సినిమాలో కీలకమైన 40 నిముషాల ఎపిసోడ్ ను ప్రభాస్ నిలబెట్టేసాడు. ప్రభాస్ డైలాగ్స్ విషయంలో రైటర్ పెన్నుకు పదును పెట్టాడు. ప్రభాస్ పెళ్లి డైలాగ్ కు థియేటర్స్ హోరెత్తాయి. ఇక శివయ్య కు తన కన్ను దానం చేసే సీన్ సినిమాకే హైలెట్ గా నిలిచింది. క్లైమాక్స్ లో తన అద్భుతమైన నటనతో మంచు విష్ణు ప్రేక్షకులతో కంటతడి పెట్టించాడు.

# రూట్ మార్చిన రామ్ పోతినేని



టాలీవుడ్ ట్రెండ్ మారింది. లవ్ స్టోరీస్, యాక్షన్ ఎపిసోడ్లను పక్కకు పెట్టి హారర్, మైథాలజీ, సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాల వైపుగా అడుగులేస్తోంది. హనుమాన్, విరూపాక్ష, పొలిమేర, కల్కి చిత్రాలను ఆడియన్స్ కొత్తగా ఫీలై హిట్స్ ఇవ్వడంతో వీటిపై నిర్మాతలు, దర్శకులు దృష్టి పెడుతున్నారు. ఇక ఇండస్ట్రీలో ఏది నడిస్తే అదే ఫాలో అవ్వాల్సిన పరిస్థితి హీరోలది. ట్రెండ్‌కు తగ్గట్టుగా మారిపోతున్నారు. చిరంజీవి విశ్వంభర, ప్రభాస్.. నిఖిల్ స్వయంభు, తారక్- త్రివిక్రమ్ కథలు సోషియో ఫాటసీ అండ్ మైథాలజీ రిలేటెడ్ ఫిల్మ్ చేస్తున్నారు. మైథాలజీ మాత్రమే కాదు సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాలకు సై అంటున్నారు హీరోస్. ముఖ్యంగా బ్లాక్ మ్యాజిక్, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్టులపై ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. ఇప్పుడు ఈ జోనర్‌లోకి ఎంటర్ కాబోతున్నారు రామ్ పోతినేని. మాస్ ఇమేజ్ కోసం పరుగులెత్తి యూ టర్న్ తీసుకున్న రామ్ ఇప్పుడు అతీంద్రియ శక్తుల కాన్సెప్ట్ కథతో రాబోతున్నాడట. ఈ కథ ఫస్ట్ రానా నుండి చైతూ ఆపై రామ్ దగ్గరకు వచ్చినట్లు తెలుస్తోంది. కిశోర్ అనే కొత్త దర్శకుడి ఛాన్స్ ఇస్తున్నాడట రామ్. ఈ సినిమాను ఆర్కా మీడియా నిర్మిస్తుండగా రానా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూకాతో బిజీగా ఉన్న ఈ ఎనర్జటిక్ స్టార్ ఈ ఇయర్‌ఎండింగ్ నుండి ఈ ప్రాజెక్టును పట్టలెక్కించనున్నాడని టాక్. మొత్తానికి టాలీవుడ్ మారుతోంది. రొటీన్ మాస్ కథలను పక్కనపెట్టి విభిన్న కథలతో సినిమాలు చేసేందుకు కుర్ర హీరోలు ముందుకు వస్తున్నారు. ఇక ప్రేక్షకుల నుండి రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి.

# గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

## రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి






వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు.ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.



# కుబేర విషయంలో మొదటి విజయం అదే!

: ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన సినిమా కుబేర. నాగార్జున కీలక పాత్రలో నటించిన ఈ సినిమా పాజిటివ్ టాక్ తో బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుంటుంది. ఎప్పుడూ సెన్సిబుల్ లవ్ స్టోరీలను తెరకెక్కించే శేఖర్ కమ్ముల నుంచి కుబేర లాంటి సినిమా చూసి అందరూ ఆశ్చర్యపోయారు. తక్కువ టైమ్ లోనే రూ.100 కోట్ల మార్కెట్ లోకి అడుగపెట్టిన ఈ సినిమా సక్సెస్ విషయంలో శేఖర్ కమ్ముల ఎంతో ఆనందంగా ఉన్నారు. ం ఏ స్తాయిలో ఉందంటే.. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. గతంతో పోలిస్తే ఇప్పుడు అన్ని విషయాల్లోనూ మార్పులొచ్చాయని, ఒకప్పుడు 20 ఏళ్ల వారికి తెలిసే విషయాలు ఇప్పుడు సోషల్ మీడియా పుణ్యమా అని 10 ఏళ్ల పిల్లలకే తెలిసిపోతున్నాయని, ఇంత ఫాస్ట్ జెనరేషన్ కు తగ్గట్టు కథ రాయగలనా అని కథ మొదలుపెట్టే ముందు తాను అనుకున్నట్టు శేఖర్ కమ్ముల తెలిపారు. అందరినీ మెప్పించే కథ రాయడమే కుబేర విషయంలో తాను అందుకున్న మొదటి విజయమని, కుబేర లాంటి కథతో తెరకెక్కిన సినిమాను తీయడం అంత ఈజీ కాదని, సినిమాలో ఎలాంటి లవ్ స్టోరీ, సాంగ్స్ లేకుండా కథను మూడు గంటల పాటూ నడిపించడమంటే మాటలు కాదని, కేవలం కథతో ఆడియన్స్ ను మెప్పించడం చాలా కష్టమని, కానీ తాను ఆ టెస్ట్ లో కథ విషయంలోనే పాసైనట్టు తెలిపారు శేఖర్. కుబేర కథ చాలా పెద్దదని, కానీ సినిమా పెద్దదైపోతుందని రన్ టైమ్ ను దృష్టిలో పెట్టుకుని కథను వీలైనంత షార్ప్ గా చెప్పే ప్రయత్నం చేశామని, తెలుగు ఆడియన్స్ కు సినిమా అంటే 2 గంటల 45 నిమిషాలు అనే ఫీలింగ్ ఉండిపోయిందని, దాని కంటే మరికొన్ని నిమిషాలు ఎక్కువున్నా పెద్ద సినిమాగా భావిస్తూ రన్ టైమ్ ఎక్కువ అంటున్నారని ఆయన చెప్పారు. కుబేర కథను ఇంతకంటే ఎడిట్ చేయడం తమ వల్ల కాలేదని, రిలీజ్ కు ముందు ఈ విషయంలో చాలా టెన్షన్ పడ్డానని, కానీ రిలీజ్ తర్వాత ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చూసి చాలా సంతోషించినట్టు శేఖర్ కమ్ముల చెప్పారు.



## పరిమితికి మించి తీసుకెళ్తున్న స్కూల్ విద్యార్థులఐదు ఆటోల స్వాధీనం



తిరుపతి(విజయ సారథి):జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు విద్యార్థులను తరలిస్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అలిపిరి వద్ద భారతీయ విద్యా భవన్ పాఠశాల నందు స్కూల్ విద్యార్థులు తరలిస్తున్న ఆటోల డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మోటారు వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు , మోహన్ కుమార్ తెలియజేశారు. వాహనాలు అధికమైన వేగంతో వెళ్లరాదని మరియు పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళ్లే ఆటోలపై తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలియజేశారు. ముత్యాల రెడ్డి కూడలి వద్ద మోటార్ వాహన తనిఖీ అధికారి అతికానాజ్ స్కూల్ విద్యార్థులు తరలించి ఆటోలపై ఐదు కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం మరియు అధిక పరిమితికి మించిన విద్యార్థులతో వెళ్లే వాహనాలపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు ఆటోలో పంపేటప్పుడు సురక్షిత అంశాలపై శ్రద్ధ వహించాలని అలాగే పాఠశాల యాజమాన్యం కూడా డ్రైవర్లకు తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశించారు

## ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ సక్సెస్



తిరుపతి(విజయ సారథి):తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి రిజిస్ట్రేషన్ ఆదివారం రాత్రి 9 గంటలకు వరకు ఈ ప్రక్రియ దిగ్విజయంగా కొనసాగిందని, తిరుపతి పరిసరాల ప్రాంతాల డాక్టర్లు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు ఈ సందర్భంగా తెలిపారు×. మొత్తం డాక్టర్లు 650 మంది రిజిస్ట్రేషన్, రీ -రిజిస్ట్రేషన్, ఎన్ ఓ సి లు, మరియు నూతన రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వయోవృద్ధుల డాక్టర్లు ఈ ప్రక్రియ చాలా బాగుందని, ఈ ప్రక్రియను మరల ఎస్ వి వైద్య కళాశాలలోనే కొనసాగించాలని డాక్టర్ శ్రీహరి రావు ని కోరినారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మరల డిసెంబర్ నెలలో కానీ జనవరిలో గాని రెండవ రౌండ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, సామాజిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ ఎస్. సునీత, ఐ.ఎం.ఏ డాక్టర్లు,డాక్టర్ వాసుదేవ నాయుడు, డాక్టర్ జనార్ధన్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ హరికృష్ణ, విజయవాడ ఏపీఎంసీ సిబ్బంది, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అపన్న హస్తం అందించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం(విజయ సారథి):శనివారం ఒక దినపత్రికలో 'ఆ ఇద్దరు' కథనానికి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి స్పందించారు.మంత్రాలయం మండలం మాధవరం తాండ గ్రామానికి చెందిన సుగాలి చిన్న రంగమ్మ,ఆమె కూతురు కిర్తిబాయిలు గూడు లేక చెట్టు నీడన జీవనం సాగిస్తున్న వైనంపై ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి స్పందించారు.వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డిని యం తాండకు వెళ్లి చిన్న రంగమ్మ,కిర్తిబాయిలను కలిసి,శాశ్వత ప్రాతిపదికన దాదాపు ఒకటిన్నర సెంట్ల స్థలం కొని ఇవ్వడంతో పాటు, ఇంటి నిర్మాణానికి అవసరమైన అదనపు ఖర్చులు,కిర్తిబాయి చదువుకు అయ్యే ఖర్చు భరిస్తామని ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి తరుపున హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంపురం రెడ్డి కుటుంబ సభ్యులకు చిన్న రంగమ్మ,కిర్తిబాయి లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మద్యం మత్తులో భార్యపై దాడి

### అడ్డువచ్చిన అత్తమామల నరికివేత

నెల్లూరు,జూన్29 శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. మద్యం మత్తులో భార్యపై దాడి చేసిన వ్యక్తి.. అడ్డువచ్చిన అత్తమామలనూ నరికేశాడు. దుత్తలూరులోని ఎస్టీ కాలనీలో ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఏలూరి వెంగయ్య, అంకమ్మ భార్యాభర్తలు. మద్యం మత్తులో ఉన్న వెంగయ్య.. భార్యపై కోపంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. అడ్డుకునేందుకు యత్నించిన మామ కంజయ్య, అత్త జయమ్మనూ నరికేశాడు. దీంతో అత్తమామలు అక్కడికక్కడే మృతిచెందారు. భార్య అంకమ్మకు తీవ్రగాయాలయ్యాయి. ఆమెను ఉదయగిరి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అంకమ్మ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.

# తప్పుడు సమాచారం ఇవ్వడం అధికారులకు తగదు

మంత్రాలయం(విజయ సారథి):162 దుకాణాల గురించి నేను అడగ లేదుమంత్రాలయంసమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరిన నాకు తప్పుడు సమాచారం ఇవ్వడానికి గల కారణాలు తెలపాలని గనేకంటి రఘు తహసీల్దార్ కె. రమాదేవి ని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తప్పుడు సమాచారం కాకుండా నేను దరఖాస్తు చేసుకున్న దానికి తగిన సమాచారం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 3 2025 వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అన్యాక్రాంతమైన సర్వే నెంబర్ 54 లోని 50 సెంట్ల స్థలం గురించి, సర్వే నెంబరు 01 లో గత కొన్నేళ్ల క్రితం నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్న అక్రమ కట్టడాల గురించి వివరాలు అడిగానని తెలిపారు. సర్వే నెంబర్ 54 లో ఎల్ ఎఫ్ రోడ్డును శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వారు ఆక్రమించి 1.46 ఎకరాల్లో బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్ణాటక బ్యాంకు లకు బిల్డింగులు నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా సర్వే నెంబర్ 01 లోని నదీ పోరంబోకు భూమిలో బృందావన



గార్డెన్ అనే అద్దె గదుల సముదాయం, పంచముఖి దర్శన్ అనే అద్దె గదుల సముదాయం, రంగ భవనం అనే దాస సాహిత్య భవనం, సర్వఘ్న మందిరం, వ్యాస మందిరంతో పాటు ఇతర భవనాలను నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని వాటిని నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి పొందారా? లీజు అగ్రిమెంట్ ఉందా? ఉంటే ఏ అధికారి ఇచ్చారు. నదీ పోరంబోకు లీజు ఎంతని నిర్ణయించారు, ఎన్ని ఏళ్లు ఇచ్చారు అనే విషయం పై గతంలో తహసీల్దార్ గా పని చేసిన ఎస్ రవి ని సమాచారం కోరగా నేను ధరఖాస్తులో ఎక్కడా కూడా ప్రస్తావించని దుకాణాల గురించి సమాచారం ఇచ్చి చేతులు దులుపుకోవడం మంచి పద్ధతి కాదని అధికారులకు హితవు పలికారు. అయినా సుప్రీంకోర్టు కూడా అక్రమ కట్టడాలు తొలగించాలని ఆదేశాలు ఉన్నాయని అమలు చేయకుండా ధరఖాస్తు దారున్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. లేని పక్షంలో న్యాయ స్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం కోరుతామన్నారు.

## కొత్త కృష్ణవరం పాఠశాలలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం



కిర్లంపూడి(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కొత్త కృష్ణవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ సోమవారం నాడు పదవీ విరమణ పొందినబిక్కిన వీర్రాజు మాస్టర్ కి పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈయన కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయుడుగా మొదటిసారిగా బాధ్యతలు స్వీకరించి అదే మండలం వివిధ గ్రామాల పాఠశాలల్లో 25 సంవత్సరాలు పని చేసి చివరగా కిర్లంపూడి మండలం కొత్తకృష్ణవరం ఉన్నత పాఠశాలలో 2023 జూన్ నెలలో ప్రమోషన్ పై ఇక్కడికి వచ్చారు. ఈయన గత రెండు సంవత్సరాల నుండి కూడా విద్యార్థులను క్రమశిక్షణతో పాటు తనదని శైలులో విద్యను అందించారని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఆయన చేసిన సేవలు కొనియాడారు. చివరగా విద్యార్థులు వీర్రాజు మాస్టర్ చేకేకులు కట్ చేయించి గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు, పాఠశాలవైస్ చైర్మన్, మిడ్ డే మీల్స్ వర్కర్స్ కలిసి పదవీ విరమణ పొందిన బిక్కిన వీర్రాజు మాస్టర్ కి శాలువలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లుజి.సుధామాధురి,జి.సురేష్ఉపాధ్యాయులు మాడెం నాగేశ్వరరావు, గోవిందరాజులు, శివశంకర్, రామలక్ష్మి, అర్జున్ కుమార్, సురేష్, సతీష్, సర్పంచ్ జి.అనంతలక్ష్మి, టిడిపి నాయకుడుబి. సుబ్బారావు, పాఠశాల చైర్మన్ సిహెచ్. వీరబాబు, వైస్ చైర్మన్ పి. అచ్చుత గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## ప్రతి బిడ్డకు విద్య ప్రాథమిక హక్కు, కార్మికులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలి

కర్నూలు(విజయ సారథి):ఆరు నుండి 14 సంవత్సరాల మధ్య గల పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్య యొక్క ప్రాముఖ్యత విధివిధానాలను వివరిస్తూ కర్నూలు జిల్లా సహాయ కార్మిక అధికారి మహమ్మద్ సమీర్, కేశన్న తెలిపారు. కర్నూల్ నగరం నందలి 48వ వార్డు నందు రోజా వీధిలో కర్నూలు జిల్లా రంగస్థలం కళాకారుల ఐక్యవేదిక సమన్వయకర్త బైలుప్పల షఫీయుల్లా సహకారంతో ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకుల పంపిణీ రోజా వీధి మహిళా నాయకురాలు సుమలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మిక అధికారులు విద్యార్థి దశలోని పిల్లలను తప్పక పాఠశాలలకు పంపాలని కార్మికులకు తెలిపారు. నేటి బాలురే రేపటి భావి పౌరులని, ఉత్తమ విద్యను అభ్యసించి భారత జాతీయ స్థాయిలో మంచి పౌరులుగా ఎదిగి దేశ సంరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ నీతి నిజాయితీ గల పౌరులుగా ఎదగాలని కచ్చితంగా విద్యను అభ్యసించాలని కార్మికులకు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించి విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చాలని అన్నారు. ఈ నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్మిక అధికారి మహమ్మద్ సమీర్, అధికారి కేసన్న, బైలుప్పల షఫీయుల్లా, మీసాల సుమలత, మైనార్టీ నాయకులు డి సిద్ధిక్ భాష, రంగస్వామి, అన్వర్ రాముడు నారాయణ మ్మ కర్రెమ్మ శేషమ్మ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతం చేయండి

### డ్రైడే-ఫ్రైడే ను పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి

నంద్యాల(విజయ సారథి):జిల్లాలో జూలై 1 నుంచి డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించి డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో డెంగ్యూ మాసోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను జెసి, వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై నెలలో జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇందుకు ప్రభుత్వం మూడు పద్ధతులను పాటించాలని సూచించిందని చెప్పారు.. డెంగ్యూను ఓడించడం, నీటిని పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతల పెట్టడం తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే మలేరియా నివారణకు కూడా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2047 విజన్ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని... డెంగ్యూ, మలేరియాలను నివారించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన కాకినాడపంచాయతీరాజ్ ఈఈ కి ఘనంగా సన్మానం



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లాపరిషత్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో సుమారు39 సంవత్సరాల ఐదు మాసాలు పాటు వివిధ హోదాల్లో వివిధ జిల్లాల్లో పనిచేస్తూ చివరగా కాకినాడ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంలోఈ ఈ పనిచేస్తూ పదవీ విరమణ పొందిన నాగిరెడ్డి శ్రీనివాస బుల్లిసత్తిరాజు ను ఆదివారం కాకినాడ శుభం కాపు కళ్యాణ మండపంలో తోటిఉద్యోగులు, ప్రజాప్రతినిధులు,బంధువులు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. కాకినాడపంచాయతీరాజ్ ఎస్. ఇ.ఏవీఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినసమావేశంలో ముఖ్యఅతిథిగా విజయవాడఇంజనీరింగ్ అండ్ చీఫ్ బాలు నాయక్ పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూతొలిత ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని చాకచక్యంగా తాను అప్పగించిన బాధ్యత నెరవేర్చువారని రాజకీయనాయకులు, తోటి ఉద్యోగులు పేర్కొన్నారు. చివరగా పదవి విరమణపొందిన ఎన్.ఎస్. బి. సత్తిరాజు మాట్లాడుతూ తాను ఉద్యోగ జీవితంలో వివిధ జిల్లాల్లో పనిచేశానని నాకుసహకరించిన తోటిఉద్యోగులకు, ఉన్నత స్థాయి ఉద్యోగులకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఏ ఉద్యోగి అయినాజీవితంలో చివరకుపదవి విరమణ చేయడం తప్పదని అన్నారు. అనంతరం మంగళవాయిద్యాల మధ్య సత్తిరాజు,లక్ష్మి దంపతులను అక్కడ ఉన్న ఉద్యోగులు, బంధువులు కలిసిశాలువాలు కప్పి,పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, మాజీఎమ్మెల్యేలు వరుపులసుబ్బారావు, పర్వత ప్రసాద్, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి ( బాబు) వరుపులతమ్మయ్య బాబు, ఆర్డబ్ల్యూఎస్ రిటైర్డ్ ఎస్ఇ శ్రీనివాస్, రిటైర్డ్ ఈ ఈ చౌదరి, కాకినాడపంచాయతీరాజ్ రిటైర్డ్ ఈ ఈ,వి విఎస్ ఎన్ మూర్తి ,కత్తిపూడి పంచాయతీరాజ్ డి ఈ చవలరాము, పలువురు డి ఇ లు ,ఏఈలు జిల్లా పరిషత్ ఇంజనీరింగ్ ఉద్యోగులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీ4 కార్యక్రమం కింద నిర్మల చదువుకు సహకారం

కర్నూలు(విజయ సారథి):రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పీ4 కార్యక్రమం కింద నిర్మల విద్యార్థినికి 21బబి సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమి హైదరాబాద్ వారు ఉచిత చదువు, వసతి, భోజన సదుపాయాలతో మూడు సంవత్సరాల డిగ్రీ, ఐ.ఏ.యస్ కోచింగ్ తో పాటు ఒక సంవత్సరం ప్రత్యేక అడ్వాన్స్ శిక్షణ ఇచ్చుటకు సహకారం అందించడానికి ముందుకు వచ్చింది.ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామానికి చెందిన విద్యార్థిని నిర్మలది నిరు పేద కుటుంబం ఆమె తల్లితండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. నిర్మల 2023లో పదవ తరగతి పరీక్షల్లో 600కు గాను 537 మార్కులు సాధించింది. అయితే పై చదువులు చదివించడానికి ఆర్థిక స్థోమత లేక తల్లితండ్రులు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నంచారు విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ సృజన గారు నిర్మలను చదివించేందుకు కృషి చేసి ఆస్పరి లోని కస్తూరిబా గాంధీ కళాశాల లో ఇంటర్మీడియట్ లో చేర్పించారు ఇంటర్ లో 1000 మార్కులకు గాను 966 తెచ్చుకొని ఔరా అనిపించింది. అయితే నిర్మల ఐపిఎస్ లక్ష్య సాధనే తన జీవితాశాయమని అందుకు తగిన చదువుకు సహకారం అందించాలని సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ని కలిసి అభ్యర్థించింది దీంతో ఆయన ఈ విషయాన్ని హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐ.ఏ.ఎస్ అకాడమీ వారితో మాట్లాడి నిర్మలకు పీ 4 కింద ఉచిత విద్యను అందించాలని కోరగా డిగ్రీ ఉచిత చదువు తో పాటు , సివిల్స్ కోచింగ్ , వసతి, భోజన సదుపాయం ఉచితంగా అందించేందుకు అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీమతి బి.నవ్య నిర్మల ను అభినందిస్తూ మంచిగా చదువుకుని ఐపిఎస్ కావాలని ప్రోత్సహించారు. ఇదేవిధంగా పీ 4 కార్య క్రమం క్రింద దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు, తదుపరి ముఖ్య ప్రణాళిక అధికారి ని సీఈఓ సెట్కూరు ని వెంటనే ఈ వివరాలు మొత్తం ఆన్లైన్ లో పి4 కార్యక్రమం క్రింద నమోదు చేయించాలని కోరారు. అనంతరం విద్యార్థిని నిర్మల మాట్లాడుతూ తన ఉన్నత చదువులకు, సహకరిస్తున్న ఎంపీ నాగరాజు కి, జాయింట్ కలెక్టర్ కి, 21 సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమి వారికి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, సివిల్ సర్వీసెస్ లో తప్పక ఉత్తీర్ణత సాధిస్తానని తెలిపారు.



సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో... గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గారు

## బాలసదనంలోని బాలలకు యూనిఫాంలో అందజేసిన దాతలు



తిరుపతి(విజయ సారథి):చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించిన జీ వ ద ు య ు ం ( గ ూ ా ప్ స ు బ . ు య ల ం మదనప ల్లి దేవ త నగర్ నాలుగవ రోడ్డు నందు గలిగిన చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో నేటి ఉదయం నిరంతర దాతలు జీవదయ గ్రూపు సభ్యులు సంస్థను సందర్శించి పిల్లలకు అవసరమవు 33 వేల రూపాయల విలువ గలిగిన 70 జతల స్కూల్ యూనిఫామ్ లను చిన్నారులకు వితరణ చేశారు.. ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి గారు మాట్లాడుతూ రాజస్థానీ మార్వాడి కుటుంబ సభ్యులు మదనపల్లెలో వచ్చి నివాసం వుంటూ వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ వ్యాపార రంగంలో తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకుని దానిలో అభివృద్ధి చెందుతూ తమకు వచ్చిన లాభాలలో కొంత భాగం సేవ చేయాలనే గొప్ప సంకల్పంతో ప్రతి సంవత్సరం వారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని అవసరాలను గుర్తించి పిల్లలకు సహకరిస్తుంటారు... సొంత లాభం కొంత మానుకొని తోటి వారికి తోడ్పడవోయ్ అని జీవదాయ గ్రూపు సభ్యులు నేడు పిల్లలకు 70 జతల స్కూల్ యూనిఫామ్ అందించడం చాలా సంతోషకర విషయం అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో జీవదయ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు, నిరాధారణకు గురైన పిల్లల పట్ల వారికున్న అంకితభావం, మరియు వృద్ధుల ఆలనా పాలన చూసుకుంటున్న విధానం మాకు చాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి.అందుకనే ప్రతి సంవత్సరం మాకు వచ్చిన లాభాలలో కొంత భాగం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ లో ఉన్నటువంటి నిరాధారణకు గురైన పిల్లలకు మా వంతు సహకారం అందిస్తున్న భవిష్యత్తులో కూడా ఇలానే సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా సమస్య వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ గారు జీవదయ గ్రూప్ సభ్యులకి సమస్త జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ కాలేజీ హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డిని తక్షణమే విధుల నుండి తొలగించాలి

### నవ్యాంధ్ర స్టూడెంట్ జేఏసీ, మాల విద్యార్థి సంఘం, డిమాండ్.

కర్నూలు(విజయ సారథి):కర్నూల్ నగరంలోని ఇందిరాగాంధీ నగర్ లో ఉన్నటువంటి ఎస్సీ కాలేజ్ హాస్టల్ లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి వెంకటరెడ్డి కాలేజ్ హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం టిఫిన్ భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు అడిగితే వారిని కులం పేరుతో దూషిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పడుతున్నటువంటి హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని నవ్యాంధ్ర స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అయ్య స్వామి, మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం సోషల్ వెల్ఫేర్ ఇన్చార్జ్ అధికారి తులసి దేవి గారి దృష్టికి తీసుకెళ్లి, అనంతరం సోషల్ వెల్ఫేర్ ఆఫీసు ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్స్ లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, మెనూ ప్రకారం ఒక్కరోజు కూడా టిఫిన్ పెట్టకుండా, కనీసం కోడిగుడ్డు గాని, అరటిపండు కూడా ఇవ్వడం లేదని విద్యార్థులు నిలదీస్తే వార్డెన్ గారు సీనియర్ విద్యార్థులకు మద్యం సేవించి వారితో విద్యార్థులని కొట్టించడం జరుగుతుంది. కనీసం త్రాగటానికి మంచినీరు గాని, విద్యార్థులు స్నానం చేయడానికి నీటి సౌకర్యం లేదు. హాస్టల్లోకి కొంతమంది బయట నుంచి వచ్చి మద్యం సేవిస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కూడా హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి ఏమాత్రం పట్టించుకోకుండా కనీసం విధులకు హాజరు కాకుండా కొత్తగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థుల నుంచి అడ్మిషన్ పేరుతో ఒక్కొక్కరి నుండి 1000 రూపాయలు వసూలు చేస్తూ ధనార్జనే ధ్యేయంగా డబ్బులు సంపాదిస్తున్నారు. హాస్టల్ వార్డును వెంకట రెడ్డి గారు కుల అహంకారంతో విద్యార్థులను కులం పేరుతో దూషిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి తక్షణమే విధులనుండి తొలగించి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జులై ఒకటో తేదీన సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ గారికి వినతి పత్రం సమర్పిస్తున్నట్లు వారు తెలియజేశారు



# ప్రజా సమస్యల పరిష్కరించాలని కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ అధ్యక్షులు

చంద్రగిరి(విజయ సారథి): చంద్రగిరి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఐరాల లోకేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం పలు సమస్యలతో సతమతమవుతుంది. మేము అది చేస్తాం, ఇది చేస్తాం అని గొప్పలు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి ఆచరణలో విఫలమైంది. "దోచుకో.. పంచుకో" అనే నినాదంతో ముందుకు దూసుకు వెళుతున్నట్టుంది వీరి నైజం. వీరి విధానాల వల్ల మన నియోజకవర్గం వనరులను, సౌకర్యాలను కోల్పోవాల్సి వస్తుంది. దీంతో ముందు ముందు నియోజకవర్గం ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి దాపురించేలా వుంది. ప్రభుత్వ స్థలాలు, ఆలయాలు, బళ్ళు కాదేది ఆక్రమణకు అనర్హం అన్న రీతిలో వీరి దందా కొనసాగుతుంది. అటు రెవెన్యూ అధికారులు గానీ.. ఇటు పోలీసు యంత్రాంగం వీరి ఆటలను, అక్రమాలను చోద్యం చూస్తుందే గానీ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుంది. ప్రస్తుతం తిరుపతి రూరల్ మండలంలోని పేరూరు పంచాయతీలోని సర్వే నెం. 529 4ఏ లోని ఆన్ లైన్ అడంగల్లో అనాదీనంగా వున్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్న అందరికీ తెలిసిందే. అలాగే కసిం కాలువ గడ్డ, చెరువు, కాలువ భూముల్లో కొందరు కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ కట్టడాలు, నిర్మాణాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే వీరు చేస్తున్న అక్రమాల చిట్టా చాలా వుంది. మా నియోజకవర్గంలో ఈ సమస్యలే కాకుండా చాలా మంది కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఇసుక, గ్రావెల్ మొదలైన పలు రకాలు దోపిడీ చేస్తున్నారు. అలాగే మీకు తెలియని విషయమేమి కాదు. ఈ మధ్య ఆలయాల పైన కూడా దౌర్జన్యాలు చేసి కూల్చేసి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉదా: తిరుచానూరు వద్ద వారాహీ ఆలయం, దామినీడు వద్ద అమ్మవారి గుడులను కూల్చేసిన విషయం తమకు తెలిసినదే. పరాకాష్ఠకు చేరుతున్న వీరి ఆక్రమాలు, అన్యాయాలను గాడిలో పెట్టాల్సిన అధికార యంత్రాంగం, పాలకులు నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమాలు ఇలానే సాగితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేము ప్రజలతో మమేకమై ప్రత్యక్ష ఉద్యమాలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటాము. ఇటువంటి అన్యాయాలను మీడియా రంగం కూడా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత వుందని కోరుకుంటున్నాను. ఈ రోజు అనగా సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది.



## జిల్లాలో జూలై 1 నుండి సెప్టెంబరు 30 వరకు గ్రామ స్థాయి జమ సురక్ష కార్యక్రమం పటిష్టంగా నిర్వహించాలి

### కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన అవసరం.

### 2014లో తెరిచిన జనధన్ ఖాతాల రీ-కెవైసి తప్పనిసరి.

### :జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):జులై 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం గ్రామస్థాయి జన సురక్ష, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం ద్వారా జూలై 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని డిఆర్డిఏ, డిఎల్డిఓ, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన క్రింద వయోపరిమితి 18 నుండి 70 సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.20/-చెల్లించాలన్నారు. ఇందుకు ప్రమాద బీమాగా రెండు లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.436 చెల్లిస్తే వారికి కూడా రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే అటల్ పెన్షన్ యోజన లో భాగంగా నెల నెల కొంత సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్న ఎడల 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ రూపంలో ఖాతాదారునికి అందజేయడం జరుగుతుందన్నారు.2014 సం.లో బ్యాంకులలో తెరిచిన జనధన్ ఖాతాలకు సంబంధించి 2026 జూన్ 30తేదిలోగా రీ-కెవైసి చేయించుకునేలా ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఆధార్ కార్డు, ప్రస్తుత ఫోటో అందజేయాలన్నారు. అదే విధంగా డిజిటల్ లావాదేవీల పైన కూడా ఖాతాదారులకు సరైన అవగాహన కల్పించాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా డిజిటల్ ఆర్థిక లావాదేవీలపై కూడా గ్రామీణ ప్రజలకు కూడా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీపై స్పందించని విద్యాశాఖి

### :ఎన్ఎస్యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్ యాదవ్

కర్నూలు(విజయ సారథి):కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల దో పిడిచేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించడంలేదు ఫీజుల దోపిడి అరికట్టకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతావని ఎన్ ఎస్ యూ ఐ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్ యాదవ్ విద్యాశాఖను హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కర్నూల్ జిల్లా లో ఉన్న కార్పొరేట్, ప్రవేట్, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ బెల్టు, షూ వంటి వాటి పేర్ల తొ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లగా పిలుస్తున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి అని తెలిపారు. దీనికి సంబంధించి పాఠశాలలు విద్యార్థుల సంఖ్య ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి అయితే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల విక్రయాలలో ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అని అన్నారు. ఇంత జరుగుతున కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారులు నోరు మెదపద లేదని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు కల్పించకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నడుపుతున్నారని వారు అన్నారు. దీంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదివించాలని కోరిక ఉన్న తల్లితండ్రులు ఫీజులను చూసి భయపడుతున్నారు . ఇప్పటికైనా జిల్లా, విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలలను తనిఖీ చేసి, పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యూ ఐ)ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు శంకర్,శ్రీకాంత్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించండి..!

### జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



కడప(విజయ సారథి):పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన పిర్యాదులు..1) ఎర్రగుంట్ల మండలానికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ పీజీ వరకు చదువుకున్నానని ఎర్రగుంట్లలో బాలాజీ ఆశ్రమంలో టేక్ కేర్ ఉద్యోగం ఇప్పించి ఉపాధి కల్పించాలని అర్జీని సమర్పించారు2) సిద్ధవటం మండలం ఎసవపేట గ్రామానికి చెందిన శాంతమ్మ అనే మహిళ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని ఇటీవల భర్త చనిపోయారని వితంతు పింఛను మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు3) కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామానికి చెందిన వెంకట సుబ్బమ్మ అనే మహిళా మా గ్రామంలో మూడు సెట్ల స్థలం ఉందని మా స్థలం పక్కన ఉన్న రాస్తాతో కలిపి మా స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించారని భూ సమస్యను పరిష్కరించాలని అర్జీని సమర్పించారుఈ కార్యక్రమంలో ఎస్డీసీ, ఇన్చార్జ్ డిఆర్ఓ వెంకటపతి, డ్వామా పిడి ఆది శేషారెడ్డి, , డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , సిసి రోడ్ల నిర్మాణం

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి వినతి

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజవర్గం మంత్రాలయం రామచంద్ర నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణాల గురించి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు పట్టణ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎం. రాజు మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం రామచంద్ర నగర్ కాలనీ సెల్ టవర్ ఏరియా , 14వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్లు వేసి సిసి రోడ్లు వేయడం మరిచారు, అదేవిధంగా రామచంద్ర నగర్ కాలనీలో ఇంకా 7 వీధులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణాన్ని చేపట్టలేదు . మండల అధికారులకు గత నాలుగు నెలలుగా వినతుల రూపంలో సమస్యను వివరిస్తున్న నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గురించి సబ్ కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వివరించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం పట్టణ నాయకులు ఎం మనోజ్ ,డి .వెంకటేష్, కే చిన్న రాజు, ఎం .మురళి లు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com